

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 25 | నవంబర్ | 2025 | పేజీలు : 22


## మహిళల అభ్యున్నతే.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

కొత్తపల్లిగోరి పర్యటనలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



2 లో



# నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ

ఏక కాలంలో అన్ని సెగ్మెంట్ల లో పంపిణీకి ఏర్పాటు

25, 26 తేదిల్లో మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాల పంపిణీ

విస్తృత ఏర్పాట్లు చేసిన అధికారులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మేజర్ న్యూస్ 24: ఉమ్మడి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో నేడు మంగళవారం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీకి అధికారులు మిగతా 2లో..

## రెచ్చిపోతున్న మట్టి మాఫియా

నర్సంపేట నడి ఒడ్డున మొరం దందా



3 లో



## నేను రాజీనామా చేయడం లేదు

స్పీకర్ నిర్ణయం ఎలా ఉన్నా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి










# మహిళల అభ్యున్నతే.. ప్రజాప్రభుత్వ లక్ష్యం



కొత్తపల్లిగోరి/రేగొండ, నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): మహిళల ఆర్థిక అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వ అభ్యుదయమని, వారిని ఆర్థికంగా బలపడేలా వడ్డీ లేని రుణాలు, ఉచిత ప్రయాణం, వ్యాపార అవకాశాలు అందిస్తూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్లో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ధృడ సంకల్పంతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అద్దె బస్సుల యజమానిత్వం, వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి వన్నీ వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికేనని సీతక్క తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ చూపిన అభివృద్ధి బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందన్నారు. పేదల అభ్యున్నతే ధ్యేయమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరాగాంధీని ఆయన స్మరించుకున్నారు.

## ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు.. మహిళలకు కొత్త అవకాశాలు

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

### సీఎంఆర్ఎఫ్ ద్వారా 28 మంది పేదలకు రూ.8.88 లక్షల ఆర్థిక సహాయం



**జగ్గయ్యపేటలో అభివృద్ధి పనుల ప్రారంభం**

మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే జీఎస్సార్ జగ్గయ్యపేట గ్రామంలో రూ.20 లక్షలతో పంటపొలాలకు వెళ్లే కొత్త ఆయకట్టు రోడ్డు, రూ.10 లక్షలతో నిర్మించిన స్మశాన వాటిక రోడ్డు ప్రారంభించారు. ఇంటి వద్ద చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త తనుగుల మల్లయ్యను ఎమ్మెల్యే పరామర్శించారు.

**కొత్తపల్లిగోరిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని, నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు



తీసుకురావాలని, గిట్టుబాటు ధర హామీగా ఉంటుందన్నారు. రైతులు ఎవరూ ఇబ్బంది పడకుండా, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు.

**రేగొండలో ఇందిరమ్మ చీరల పంపిణీ**

మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని చీరలను అందజేశారు. మహిళల ఆర్థిక శక్తివర్ధకమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత**

కొత్తపల్లిగోరి, రేగొండ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు రూ.8,88,000 ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. పేదల ఆరోగ్య భద్రతకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా అని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఏ బాలకృష్ణన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, ఎంపిడిఓ వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు, మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు రవీందర్ రావు, ఓం ప్రకాష్, రవీందర్ రెడ్డి, ఉమేష్ గౌడ్, పున్నం రవి, కిరణ్, వీరబ్రహ్మం, భిక్షపతి, క్రాంతి పలువురు జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ

మొదటి పేజీ తరువాయి..

విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈనెల 25 , 26 అనగా మంగళవారం , బుధ వారం మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయనున్నా రు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే ఉమ్మడి జిల్లాలోని అన్ని సెగ్మెంట్ల లో ఏక కాలంలో పండుగ వాతావరణంలో జరిగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించడంతో కలెక్టర్ల ఆదేశాల మేరకు అధికారులు వడ్డీ లేని రుణాల పంపిణికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి , ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ , ఇతర ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని వారికి ముందుగా సమాచారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా వడ్డీ లేని రుణాల పంపిణి కార్యక్ర మం అట్టహాసంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో చేపట్టే కార్యక్రమంలో మండల గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు అందరూ హాజరయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## రేపు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

### సుబ్రహ్మణ్య షష్టి వేడుకలకు ముస్తాబైన ఊకల్ నాగమయ్య ఆలయం



గీసుగొండ నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని ప్రసిద్ధమైన ఉకల్ శ్రీనాగ సుబ్రమణ్య స్వామి- వల్లి దేవసేన కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుండే స్వామి వారికి పలు అభిషేకాలు, అర్చనలు జరుగుతాయని, సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయని ,ఉదయం 8 గంటలకు మయూరి వాహన సేవ,11 గంటలకు నాగేంద్ర స్వామి సహిత వల్లి దేవసేన కళ్యాణం వైభంగా నిర్వహిస్తామని తెలిపారు.ఊకల్ నాగేంద్ర స్వామిని దర్శిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని, దోషాలు తొలగిపోతాయని తెలిపారు.

## నూతన ప్రోహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: హసన్పర్తి మండల కేంద్రంలోని టిటిఎస్ సెంటర్లో ఏర్పాటు చేసిన ప్రోహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎక్సైజ్ స్టేషన్ సీఐ దుర్గాభవానిని కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ఈ స్టేషన్ పరిధిలో వచ్చే ప్రాంతాలను అధికారులను అడిగి తెలుసుకుని డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటివి లేకుండా నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులకు సూచన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ హసన్పర్తి టౌన్ లో ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల్లోకి రావాలని, గంజాయి, మత్తుపదార్థాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. తాను అడిషనల్ డీసీపీ, నిజామాబాద్ సీపీగా ఉన్నప్పుడు ప్రత్యేక టీమ్స్ వేసి మత్తు పదార్థాల నివారణకు కృషి చేశామని చెప్పారు. మత్తు పదార్థాల నివారణకై ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని, ఎక్సైజ్ అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలని అన్నారు. హసన్పర్తి సమీపంలో అనేక కళాశాలలు ఉన్నాయని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎక్సైజ్ అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం ఎక్సైజ్ శాఖ కీలకంగా పనిచేస్తోంది. అక్రమ



మద్యం రవాణా, నకిలీ మద్యం తయారీ, గూడ్స్ స్మగ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు ఈ నూతన ఎక్సైజ్ స్టేషన్ మరింత బలంగా సేవలందిస్తుంది. ప్రభుత్వ పథకాలను, చట్టాలను ప్రజలకు చేరవేయడంలో ఎక్సైజ్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజాభిమానాన్ని చూరగొనాలి,' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, హసన్పర్తి, ఐనవోలు మండలాల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, పాక్స్ చైర్మన్ చల్లా గోపాల్ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ డిపిఓ వరంగల్ అర్బన్ చంద్రశేఖర్, స్థానిక ఎక్సైజ్ సిఐ దుర్గా భవానీ, ఎస్ఐ వెంకన్న, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- నర్సంపేట నడి ఒడ్డున మొరం దందా
- రాత్రుల్లో డంపింగ్ చేస్తూ పగటి పూట మట్టి అక్రమ రవాణా
- జెసిపి ట్రాక్టర్ల సహాయంతో అక్రమ రవాణా
- అధికార పార్టీ నెపంతో విచ్చలవిడిగా అక్రమ రవాణా
- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులు
- స్థానిక ఎమ్మెల్యేకు మచ్చ తెచ్చే విధంగా వ్యవహారం
- అధికారుల అలసత్వంతో పెట్రేగిపోతున్న అక్రమ కారులు
- వీరి వల్ల పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు
- తూ తూ మంత్రంగా అధికారుల పనితీరు



నర్సంపేట నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో యదేచ్చగా సాగుతున్న మట్టి మాఫియా పట్టపగలే అక్రమ రవా ణాకు పాల్పడుతున్న అక్రమకారులు నర్సంపేట నడి ఒడ్డున జెసిబి ట్రాక్టర్ల సహాయంతో మురం దంద చేస్తున్న అధికార పార్టీ నాయకులు. అధికార పార్టీ నెపంతో అక్రమ దందాలకు పాల్పడుతున్న కొంతమంది నాయకుల పనితీరు వల్ల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యేకు మచ్చ తెచ్చే విధంగా వారి వ్యవహార శైలి. ఏమి పట్టనట్లుగా వివరిస్తున్న అధికారులు చెరువులు కుంటల నుండి రాత్రుల్లో మొరం తీసుకువచ్చి నర్సంపేట పట్టణంలో డంపింగ్ చేసుకొని పగలు సమయంలో జేసీబీ,ట్రాక్టర్ల సహాయం తో మట్టి ని తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు. అధికారుల అండదండలు లేనిదే ఇది సాధ్యమా....? అని గుసగుసలాడుకుంటున్న స్థానిక ప్రజలు. అధికారుల అలసత్వంతో పర్యావర ణానికి ప్రమాదం ఉంది.అధికారులు చూసి వెళ్ళినాక కూడా ఏమీ పట్టనట్లుగా రవాణా చేయడమే అధికారుల పనితనానికి నిదర్శనం.డంపింగ్ చేసిన మట్టి వద్దనే వారికీ సంబదించిన,మట్టిని తరలించిన ట్రాక్టర్లు,జెసిబి ఉన్న కూడా వెహికల్స్ జోలికి పోనీ అధికారులు మట్టిని సీట్ చేస్తాం కానీ వెహికల్స్ ను సిజ్ చేయం అంటున్న స్థానిక ఆర్ఐ. అధికారుల పనితీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు వీరి పనితీరు ఇలాగే ఉంటే రోజు రోజుకు పుట్టగొడుగుల అక్రమా ర్కులు పుడుతూనే ఉంటారని చర్చించుకుంటున్న స్థానికులు. ఇప్పటికైనా అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంపదను కాపాడవలసిందిగా స్థానిక ప్రజలు



కోరుకుంటున్నారు.

## ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన చిన్నాల గోనాథ్



పరకాల, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ ను సోమవారం పరకాల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు చిన్నాల గోనాథ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తో పాటు పాలకుర్తి శ్రీనివాస్, రాజన్న , రఘులు ఇనగాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## పరకాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సోమిడి అంజయ్య కమిషనర్ ను సన్మానించిన ఉద్యోగులు



పరకాల, నవంబర్ 24, మేజర్ న్యూస్: పరకాల మున్సిపల్ కమిషనర్ గా సోమి డి అంజయ్యను ని యమిస్తు ప్రభు త్వం ఉత్తర్వులు జా రీ చేయగా సోమ వారం పరకాల మున్సిపల్ కమిషనర్ గా సోమిడి అంజ య్య బాధ్యతలు చేపట్టారు.ఈ సంద ర్భంగా గంజి వెంకట్ రెడ్డి, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ హర్షద్, సినియర్ అకౌంటెంట్ శ్రీనివాస రావు, రోహిత్ లు కమిషనర్ ను మర్యాద పూర్వకంగా శాలువతో ఘనంగా సన్మానించి కమిష నర్ కు శుభాకాంక్షలు తెలిపారు.



# నేను రాజీనామ చేయడం లేదు

- స్పీకర్ నిర్ణయం ఎలా ఉన్నా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా
- గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి
- బీ ఫాంలు, పదువులు అమ్ముకునే అలవాటు నాకు లేదు
- సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేస్తే 25 లక్షలు మంజూరు
- మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, నవంబర్24,మేజర్ న్యూస్(సూర్య): తాను రాజీనామా చేయడం లేదని స్పీకర్ నిర్ణనయం ఎలా ఉన్నా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ ఉపముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యత గ్రామ స్థాయి నాయకులదేనని, వారిని గెలిపించే బాధ్యత కూడా గ్రామ నాయకులదేనని స్పష్టం చేశారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తుల ఏకాభిప్రాయం మేరకే అభ్యర్థుల ఎంపిక జరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఒకే అభ్యర్థి పోటీలో ఉండే విధంగా గ్రామ నాయకులు మండల స్థాయి నాయకుల సహకారంతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. పాత, కొత్త అనే బేధం లేకుండా అందరూ కలిసి పని చేయాలని కోరారు. గ్రామంలోని మహిళా, యువజన, అన్ని కుల సంఘాల మద్దతు కూడగట్టుకొని అందరిని కలుపుకొనిపోవాలని సూచించారు. ప్రస్తుతం అందరి చూపు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం వైపే ఉందని, అందరికీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపించాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు మంజూరు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలను గెలిపించి కానుకగా ఇచ్చి మరిన్ని అభివృద్ధి నిధులు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతీ ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీ ముఖ్యమేనని అన్నారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఎంత ముఖ్యమో ప్రజలకు వివరించాలని సూచించారు. పంచాయతీ ఎన్నికలలో పార్టీ తరపున ఒక్కరికే అవకాశం వస్తుందని, అవకాశం రానివారు తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని అన్నారు. పార్టీ కోసం పని చేసే వారికీ చాలా అవకాశాలు వస్తాయని పార్టీకి విధేయులుగా పని చేసేవారికి అవకాశం కల్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవచ్చని సూచించారు. బిఫాంలు, పదవులు అమ్ముకునే అలవాటు తనకు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తల దించుకునే పని ఎప్పటికి చేయనని గల్లా ఎగేరుకునేలానే పని చేస్తానని అన్నారు. ఫలానా వారే అభ్యర్థి అని నేను ఎవరికీ చెప్పానని అభ్యర్థి ఎంపిక నిర్ణయం మీదేనని అభ్యర్థి గెలుపు బాధ్యత కూడా మీదేనని వెల్లడించారు. ఇది మీ ఎన్నికలని పార్టీని గెలిపించుకునే బాధ్యత కూడా మీదేనని సూచించారు. అభ్యర్థి ఎంపిక ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి 10లక్షలు, సర్పంచ్ ఎన్నికను ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి 25లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎవరూ కాలువలను పట్టించుకోలేదని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రతీ చిన్న సమస్యను కూడా పరిష్కరిస్తూ కాలువల మరమ్మత్తు చేసి కాలువలు ఎక్కడి వరకు ఉన్నాయో అక్కడి వరకు గోదావరి జలాలు తీసుకువచ్చానని తెలిపారు. కాలువల ద్వారా పంటలకు నీరు అందించాం, చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు నింపుకున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండవ పంటకు కూడా సాగు నీరు అందించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పటికే ప్రతీ గ్రామంలో ఎస్డీపి, ఈజిఎస్, ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలు జరిగాయాని తెలిపారు. 2ఏళ్లలో ముఖ్యమంత్రి సహకారంతో 1400కోట్ల నిధులు తీసుకువచ్చానని తెలిపారు. తట్టేడు మట్టి తీయలేని వాడు చాలా మాట్లాడుతారని, పని చేసే వారికే కష్టం విలువ



తెలుస్తుందని విమర్శించారు.ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈ విషయాన్నీ ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ బలపడాలి, సర్పంచ్ లు గెలవాలి గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గెలుపు బాధ్యతలు అందరం సమాన స్థాయిలో తీసుకోవాలని సూచించారు. 26వ తేదీ వరకు అన్ని గ్రామాలలో కమిటీల సమావేశాలు నిర్వహించి వారి నుండి అభ్యర్థుల వివరాలను తీసుకొని వాటిని క్రోడికరించి ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థుల ప్రతిపాదనల లిస్ట్ మండల కమిటీలు అందించాలని సూచించారు. అభ్యర్థులు ప్రతిపాదనలు ఎంత తక్కువగా ఉంటే అంత మంచిదని అన్నారు. ఈ ఎన్నికలు గ్రామ నాయకులకు పరీక్ష లాంటిదని ఈ ఎన్నికలలో ఎవరూ పార్టీకి పని చేస్తున్నారో, ఎవరు వ్యతిరేకంగా పని చేస్తున్నారో తెలిసిపోతుందని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో పరిశీలకులు ఉంటారని ప్రతీ ఒక్కరి పని తీరును పరిశీలిస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ ఛైర్పెర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, జిల్లా, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 24 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 11, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 3, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురి ఇండ్లలో చోరీ..

కేసముద్రం,నవంబర్ 24: కేసముద్రం మండల పరిధి లోని అమీనాపురం గ్రామంలో ఆదివారం రాత్రి బట్టు సుధాకర్,వేలుపు గొండ ఎలియా అనే ఇద్దరు వ్యక్తుల ఇండ్లలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడి బంగారం,వెండి, నగదు రూ.10 వేలు దొంగతనం చేశారని, దొంగిలించబడిన ఆభరణాలు,నగదు అన్ని కలిపి విలువ రూ. 1,12,000 ( ఒక లక్ష పన్నెండు వేల రూపాయాలు ) ఉంటాయని పిర్యాదుల దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నామని కేసముద్రం ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపారు.

## డిసిసి అధ్యక్షులు ఇనగాలను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన చిన్నాల గోనాథ్



పరకాల, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: కుడా చైర్మన్ , డిసిసి అ ధ్యక్షులుగా నూత నంగా నియమితు లైన ఇనగాల వెంకట్రాంరెడ్డిని సోమవా రం పరకాల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయ కులు చిన్నాల గోనాథ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తో పాటు పాలకుర్తి శ్రీనివాస్, రాజన్న, రఘులు ఇనగాలకు శుభాకాంక్షలు తెలిపారు.



# వడ్డీ లేని రుణాల పంపిణీకి

# అన్ని ఏర్పాట్లు చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఏకకాలంలో నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి వడ్డీ లేని రుణాలు పంపిణిపై అన్ని జిల్లాల కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుని ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,సెర్ఫ్ సిఈఓ దివ్య దేవరాజన్లను ఆదేశించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన సూచించారు.గత ప్రభుత్వం వడ్డీ లేని రుణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసిందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ చొరవ రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండు, మూడు దశల్లో వడ్డీ లేని రుణాలు ఇప్పటికే పంపిణీ చేశామని, 25వ తేదీన మహిళా సంఘాలకు మరో పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారని, మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. చీరెలు పంపిణీపై ప్రభుత్వానికి సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన మంచి నాణ్యత గల చీరలు లభించడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన అన్నారు.ప్రత్యేక శ్రద్ధ సమన్వయంతో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను విజయవంతంగా పంపిణీ చేసినందుకు ఆయన అన్ని జిల్లా కలెక్టర్లను అభినందించారు.వీడియో కాన్ఫరెన్స్లో మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని 6107 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ 3.20 కోట్ల వడ్డీలేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం మొగుళ్లపల్లి మండలంలోని అమ్మ గార్డెన్స్ లో నిర్వహించనున్న రుణాల పంపిణీ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ వడ్డీలేని రుణాలు మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో మహిళలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## మల్టీ పర్పస్ ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా

# రైతులకు, ప్రజలకు సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో మల్టీ పర్పస్ ప్రాథమిక సహకార సొసైటీల ద్వారా రైతులకు,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దంతాలపల్లి, పెద్ద వంగర, కంబాలపల్లి, అప్పారాజుపల్లి, గంగారం లలో నూతన సొసైటీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రస్థాయి కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం (3) సొసైటీలకు ఆమోదం తెలిపి ఒక సొసైటీ కొరకు ప్రాథమిక సహకార సంఘ సభ్యుల కమిటీ ద్వారా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించాలని సూచించారు.ఈ మల్టీపర్పస్ సహకార అభివృద్ధి సొసైటీల ద్వారా రైతులకు,ప్రజలకు యూరియా, ఫెర్టిలైజర్స్, వ్యవసాయ, తదితర సేవలు అందించడం జరుగుతుందని రైతులకు త్వరగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఉపయోగపడతాయని అన్నారు.మిగతా సొసైటీల ఎంపిక ప్రభుత్వం సూచించిన జాయింట్ కమిషన్ ద్వారా చర్యలు తీసుకొని ప్రతిపాదించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్,జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఫిషరీస్ జిల్లా అధికారి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# కొనుగోళ్లలో వేగం పెరగాలి



తరిగొప్పుల, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం తరిగొప్పుల మండలం లో పలు తనిఖీ లను నిర్వహించి ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు. ముందుగా నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించి ప్రతి మహిళ కి చీర అందాలని పంచాయతీ సెక్రటరి కి కలెక్టర్ పలు సూచనలు చేశారు.అనంతరం అబ్దుల్ నాగారం లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి పలు రిజిస్టర్ లను పరిశీలించారు.ఏ రోజుకి ఆ రోజు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలని ఎక్కువ రోజులు కేంద్రాలలో పెట్టుకొని రైతులకు ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ స్వయంగా రైతులను అడిగి తెలుసు కున్నారు. ఆ తరువాత అదే గ్రామ పంచాయతీ లో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయని వెల్లడించారు. మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందుకు వడ్డీ లేని రుణాలు, యజమానులను చేసేందుకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల

### పక్కాగా రికార్డులు నిర్వహించాలి

### మెనూ ప్రకారం భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### తరిగొప్పుల మండలం లో కలెక్టర్ విస్తృత పర్యటన

### పలు తనిఖీ లు, పరిశీలన లు చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. దీనితో వారి కుటుంబ ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని పొదుపు సంస్కృతిని, వ్యాపార లక్షనాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. చివరగా కేజీవీబీ ని సందర్శించి మధ్యాహ్న భోజనం కు ఉపయోగించే ప్రతి వస్తువు ని కలెక్టర్ పరిశీలించి సరుకులను ఎప్పటికప్పుడు తాజాగా తెప్పించుకోవాలని మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో అందరికి హెల్త్ కార్డు లు వచ్చాయా, లేదా అని అలాగే అందులో పొందుపరిచిన టెస్ట్ లను చేశారా లేదా అని కలెక్టర్ విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమం లో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవో తదితరులు పాల్గొన్నారు





### నేడు వడ్డీ లేని రుణాల పంపిణీ ని

# ఏకకాలంలో నిర్వహించాలి

### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, నవంబర్ 24 , మేజర్ న్యూస్ సూర్య: నేడు మంగళవా రం, బుధవారం అనగా 25,26 వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల



పంపిణీని ఏకకాలంలో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తెలిపారు. సోమవారంమంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, సంబంధిత శాఖ అధికారులతో అన్ని జిల్లాల కలెక్టర్ లతో హైదరాబాద్ నుండి డిప్యుటీ సీఎంవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యుటీ సీఎం మాట్లాడుతూ అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఈవో దివ్య దేవరాజన్లను ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. వడ్డీ లేని రుణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు డిప్యూటీ సీఎం ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు లభించడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. ప్రత్యేక శ్రద్ధ, సమన్వయంతో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను విజయవంతంగా పంపిణీ చేసినందుకు అన్ని జిల్లా కలెక్టర్లను అభినందించారు. జిల్లా కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డి ఆర్ డి ఓ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం డిజిటల్ బోధన అత్యంత కీలకం



కొత్తపల్లిగోరి, నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం డిజిటల్ బోధన వినియోగం అత్యంత కీలకమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠాలు చెప్పిన విధానం చాలా బాగుందని, క్రమశిక్షణగా చదివితే వారి భవిష్యత్తు మరింత ప్రకాశవంతమవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా డిజిటల్ బోధనపై అవగాహన కల్పిస్తూ.. పాఠశాలలో ఉన్న అన్ని డిజిటల్ పరికరాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. పిల్లల అభ్యాస సామర్థ్యాన్ని పెంచడానికి స్మార్ట్ బోర్డులు, డిజిటల్ కంటెంట్ను రోజువారీ బోధనలో భాగం చేయాలని, ఈ విషయంలో మరింత శ్రద్ధ చూపాలని

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### కొత్తపల్లిగోరి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక పరిశీలన

### విద్యార్థులతో పాఠాలు చదివించి, డిజిటల్ బోధన వినియోగంపై పలు సూచనలు



ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్య పొందాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టిగా పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్



లక్ష్మీ రాజయ్య, ఎంపీడీఓ రాంప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**మెడికల్ క్యాంపును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి**

**గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరం**

**175 మహిళలకు ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం,**

**ఉచిత కుట్టు మిషన్ ల పంపిణీ**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**







ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 24 (మేజర్ న్యూస్): మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి ఐక్యత అవసరమని, పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలంలోని జగ్గన్న పేట గ్రామంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, లతో కలసి సిఎస్ఆర్ నిధులతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను, ఉచిత వైద్య శిబిరంను ప్రారంభం, కోటక్ మహేంద్ర వారి సహకారం తో 175 మందికి ఉచిత శిక్షణ ధృవీకరణ పత్రం, ఉచిత కుట్టుమిషనులు, ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కురేందుల శంకర్, 8 మంది ఇతరులకు 9 యూనిట్లు పాడి గేదెలను (ఒక లక్ష నలుబై వేల రూపాయల సబ్సిడీతో), ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం జంగాలపల్లి గ్రామంలో 20 కోట్ల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, గ్రామాల అభివృద్ధికి ఐక్యత దోహదపడుతుందని, పాఠశాలల్లో ఏకరూప దుస్తులను కుట్టడంతో మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక బలం చేకూరుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి మహిళల ఆర్థిక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, దానిలో భాగంగానే మొట్టమొదటగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులకు మహిళలనే యజమానులుగా చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని పేర్కొన్నారు. భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భారతదేశానికి చేసిన కృషి పేద ప్రజలకు చేసిన సేవ సాధించిన విజయాలను దృష్టిలో ఉంచుకొని ఇందిరా మహిళ సంఘాలను ఏర్పాటు చేసి వారికి అనేక విధాలుగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. జగ్గన్నపేట గ్రామంలోని ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలని సదుద్దేశంతో రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రంను ప్రారంభించడం జరిగిందని, మెడికల్ క్యాంప్ ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ములుగు ప్రాంత అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. 20 కోట్ల రూపాయల నిధులతో జంగాలపల్లి నుండి గాంధీనగర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. జంగాలపల్లి జంక్షన్ ను 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, 150 కోట్ల రూపాయలతో టూరిజం విలేజ్ ను, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, నర్సింగ్ కాలేజ్ కూడా ఏర్పాటు చేసున్నామని, ఈ ప్రాంతం రాబోయే రోజుల్లో మరింతగా అభివృద్ధి చెందుతుందని దీని ద్వారా వ్యాపార ఉపాధి రంగంగా ఎంతో ఉపయోగపడుతుందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భాల్లో కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు అందించే వడ్డీ లేని రుణాలు వారికి ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. స్వయం ఉపాధి పై జీవనం సాగిస్తూ మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్న మహిళ స్ఫూర్తి కథలు గ్రామస్తులకు వివరించారు. ములుగు గ్రామానికి చెందిన ఒక మహిళ రోజు చేపలను విక్రయిస్తూ అర కొర సంపాదనతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ తమ కుమారుడికి ఏదైనా ఉద్యోగం కల్పించాలని తరచూ కలెక్టర్ కార్యాలయానికి వచ్చేదని, ఆ మహిళాకు పది లక్షల రూపాయల ఫిష్ రిటైల్ యూనిట్ ను మంజూరు చేయగా, రామప్ప సరస్సు వద్ద చేపలను కొనుగోలు చేసి ఆ వెహికిల్ ద్వారా అనేక ప్రాంతాలలో చాపలతో చేసిన వివిధ రకాల చేపల వంటకాలను అమ్ముతూ రోజు ఎనిమిది వేల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకుంటుందని ఆ యూనిట్ ద్వారా తమ కుమారుడికి కూడా ఉపాధి అందుతుందని, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇలా అనేకమంది మహిళలు ఆ వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని చరిత్రను తిరగరాస్తు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, ఏపిఎం శ్రీనివాస్, రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, కోటక్ మహేంద్ర ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన చిన్నాల గోనాథ్



పరకాల, నవంబర్ 24, మేజర్ న్యూస్, పరకాల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంజయ్యను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ తో కలిసి సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నాల గోనాథ్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

## దమ్మన్నపేట వద్ద ఘోర ప్రమాదం

**కూలీలతో వెళ్తూ టాటా ఏస్ బోల్తా.. పలువురికి తీవ్ర గాయాలు**

**వాహనదారుడిపై కేసు నమోదు : ఎస్ఐ రాజేష్**

రేగొండ, నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దమ్మన్నపేట గ్రామ శివారులో సోమవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పత్తి ఏరెందుకు కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామానికి కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ వాహనం దమ్మన్నపేట మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ వాహనంలో సుమారు 50 మంది కూలీలు ప్రయాణిస్తుండగా, ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలు కాగా, పలువురికి స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. వాహనం వేగం ఎక్కువై







ఉండడం, మలుపు వద్ద నియంత్రణ కోల్పోవడం ప్రమాదానికి కారణమై ఉంటుందని స్థానికులు, పోలీసులు భావిస్తున్నారు. గాయపడిన వారిని స్థానికుల సమాచారంతో ఐదు 108 అంబులెన్స్ల సహాయంతో ఆస్పత్రుకి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వాహనదారుడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వాహనంలో ఇంతమంది ప్రయాణం చేయడం చాలా ప్రమాదకరమని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పంపిణీ చేయాలి

### జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా అర్హత కలిగిన ప్రతి మహిళా సభ్యురాలి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పంపిణీ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క సూచించారు.సోమవారం హైద్రాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్



సెక్రటేరియట్ నుండి ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తదితర అంశాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ, కార్యక్రమాన్ని నవంబర్ 25 మంగళవారం స్థానిక మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, ఎంపీలు లను భాగస్వాములు చేసి ఘనంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా అమలు చేస్తున్నా కార్యక్రమాలు వడ్డీ లేని రుణాల పంపిణీ,ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ పంపు, ఆర్టీసీ బస్సుల అద్దె నిర్వహణ,అమ్మ ఆదర్శ పాఠశాల పాఠశాల మౌలిక వసతుల కల్పన నిర్వహణ,యూనిఫార్మ్ స్టిచ్చింగ్,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ ,ధాన్యం సేకరణ ,లోన్ ఇన్సూరెన్సు,పాడి పశువులు ,మొబైల్ ఫిష్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మహిళా సంఘాలను భాగస్వాములను చేస్తూ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి సభ్యురాలిని సంఘాలలో 100%చేర్పించాల



ని, వికలాంగుల,వృద్ధ సంఘాలను ఏర్పాటు చేస్తూ సెర్ప్ కార్య క్రమాలను 100% పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా చేపట్టి లబ్ధిదారులకు అందించాలని తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వారి ఆర్థిక పురోగతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయడం జరిగిందని, ఇందిరా మహిళ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి వడ్డీ లేని రుణాల పంపిణీ 3.50 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణి చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళల్లో ఒక నమ్మకం, ధైర్యం వచ్చిందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రెండు మూడు దఫాలుగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం. ఈనెల 25న మరో మారు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంచబోతున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరక్టర్ మధుసూదన రాజు, డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూప,అడిషనల్ డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఎం శ్రీకాంత్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కవిత తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమావేశం ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రేపు జరగబోయే వడ్డీ లేని రుణాల పంపిణీ, ఇందిర మహిళ చీరల పంపిణీ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను భాగస్వామ్యం చేస్తూ ప్రోటోకాల్ ప్రకారం ఘనంగా కార్యక్రమాలను నిర్వహించాలని సంబంధిత అధికారులు అందరినీ ఆదేశించారు.



## టూరిస్ట్ హబ్ గా ఏకవీర ఆలయం

### ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం

### వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి



గీసుగొండ నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): ఏకవీర దేవి ఎల్లమ్మ ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి టూరిస్ట్ హబ్ గా మారుస్తామని వరంగల్ ఎంపీ కడియం కావ్య,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో చారిత్రక నేపథ్యం కలిగిన కాకతీయుల కాలం నాటి శతాబ్దాల చరిత్ర కలిగిన ఏకవీరా దేవి ఎల్లమ్మ దేవాలయాన్ని వరంగల్ ఎంపి కడియం కావ్య,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ఆలయంను సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను వారు పరిశీలించి,దేవాలయ అభివృద్ధి,సౌకర్యాల విస్తరణ పై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు శాఖ శాఖ డైరెక్టర్ అర్జున్ రావు,జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి,గీసుకొండ మండల తహసిల్దార్ రియాజుద్దీన్,పురావాస్తు శాఖ సీనియర్ అసిస్టెంట్ రాములు నాయక్,డైరెక్టర్ బుజ్జి,పర్యాటక శాఖ శివాజీ,టార్చి సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్య పాల్గొన్నారు.స్థానిక నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## నేడు పండుగ వాతావరణంలో వడ్డీ లేని రుణాల పంపిణీ

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

వరంగల్, నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో మంగళవారం స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని సెగ్మెంట్లలో ఏకకాలంలో పండుగ వాతావరణంలో జరిగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుండి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీ.ఈ.ఓ దివ్య దేవరాజన్ తదితరులతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన మంగళవారం అన్ని సెగ్మెంట్లలో వడ్డీ లేని రుణాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు.జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో గల 10 వేల 357 స్వయం సహాయక సంఘాలకు రూ. 6 కోట్ల 52 లక్షల వడ్డీ లేని రుణాల కింద పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో చేపట్టే ఈ కార్యక్రమంలో మండల, గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డీ.ఆర్.డీ.ఓ రామిరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు ఉమా, రాధిక ఐ.కె.పీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్రూం ఇళ్లు ఆక్రమించిన వారిపై కేసు నమోదు

### తొర్రూర్ ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్



తొర్రూరు నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణం గోపాలగిరి రోడ్డులోని డబుల్ బెడ్రూం ఇళ్లు ఆక్రమించిన వారిపై కేసు నమోదు. చేసినట్లు స్థానిక ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గోపాలగిరి రోడ్డులో 280 ఇండ్లు ప్రభుత్వం నిర్మించగా, ఇండ్లలోకి ఎలాంటి ప్రొసీడింగ్ పత్రాలు లేకుండా పలువురు అనుమతి లేకుండా ఇండ్లలోకి అక్రమంగా ప్రవేశించడంతో స్థానిక తహశీ ల్దార్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కేసులు నమోదైన వారిలో సిపిఎం నాయకులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్, కొమ్మనబోయిన యాకయ్య, డొనుక దర్గయ్య, మార్క సాంబయ్య లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా అనుమతి లేకుండా, ప్రొసీడింగ్ పత్రాలు లేకుండా ఎవరైనా అనధికారికంగా ఇండ్లలోకి చొరబడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం ఎస్ఐ హెచ్చరించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**ఇందిరమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**









కన్నాయిగూడెం, నవంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య ): కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు.సోమవారం రోజున ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీ. ఎస్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిపి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం కన్నాయిగూడెం మండల పరిధిలోని 16మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు.కన్నాయిగూడెం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 102సంఘాలకు 6కోట్ల 47లక్షల 55వేల రూపాయల రుణాల పంపిణీ చెక్కును మంత్రి సీతక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. డి. ఓ శ్రీనివాస్ రావు,మండల ప్రత్యేక అధికారి



వెంకటరమణ, తహసీల్దార్ యం. డి. సర్వర్, ఎంపీడీఓ అనిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యం. డి. అప్సర్ పాషా, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ

**నేడు మంగళవారం ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయాలి**

**అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలి**

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

హనుమకొండ, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీని మంగళవారం ఏకకాలంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించాలని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ లతో హైదరాబాద్ నుండి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా డిప్యుటీ సీఎం మాట్లాడుతూ మహిళ లకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమన్వ యం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్లను ఆదేశించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్ర మానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజ రు కావాలని ఆయన ఆదేశించారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండు, మూడు దశల్లో వడ్డీ లేని రుణాలు ఇప్పటికే పంపిణీ చేశామని, 25, 26వ తేదీల్లో మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు డిప్యూటీ సీఎం ప్రశంసలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మకంగా తీసుకుం దన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాల లో మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్ర మానికి జిల్లాల కలెక్టర్లు ఏర్పాట్లను పూర్తి చేయా లన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల



అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 304 కోట్లను ఈరోజే జమ చేసిందన్నారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అడిగిన వివరాలకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హనుమకొండ జిల్లాకు సంబంధించి 2బిహెచ్ కె, ఇందిరమ్మ ఇండ్ల వివరాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలియజేశారు. జిల్లాలోని న్యూశాయంపేట, కమలాపూర్ లలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో రెండువేల ఎనిమిది వందల ఇండ్లను మంజూరు చేశామని ఇందులో పదిహేడు వందలు పూర్తి చేశామని, మిగతా వారు ఇండ్లు నిర్మించుకోవడానికి సిద్ధంగా లేమని ఇచ్చారని, వారి స్థానంలో ప్రత్యామ్నాయ అర్హుల జాబితాను గుర్తిస్తున్నట్లు సీఎస్ రామకృష్ణారావు కు కలెక్టర్ తెలియజేశారు.

**వడ్డీ లేని రుణాల పంపిణీ కి ఏర్పాట్లు**

హనుమకొండ జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు అధికారులు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. హనుమకొండ జిల్లాకు సంబంధించి 12 మండలాలకు చెందిన 9046 మహిళా స్వయం సహాయక సంఘాలకు 6కోట్ల 51 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో పాటు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, గృహ నిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీ పేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిష నర్ అంజయ్య, ఇతర అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





**ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి**

# అధికారులు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 159 అర్జీలు**



హనుమకొండ, నవంబర్ 24 మేజరీ న్యూస్ సూర్య: ప్రజావాణి కా ర్యక్రమంలో ప్రజల నుం డి స్వీకరించిన అర్జీల స త్వర పరిష్కారానికి చర్య లు చేపట్టాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నే హ శబరీష్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులను ప్రజలు అందించిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో గృహ నిర్మాణ, మున్సిపల్, రెవెన్యూ, డి ఆర్ డి ఓ, వ్యవసాయ, ఉపాధి కల్పన, ఇతర శాఖలకు సంబంధించి స్వీకరించిన 159 సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చూడడం-వ్యవసాయాన్ని పండుగ చేయడమే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**సీఎం రేవంత్ రెడ్డి రైతుబిడ్డగా రైతుల పక్షపాతి**

**వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య**

వర్ధన్నపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: రైతులెవ్వరు అధైర్య పడవద్దు రైతు పండించిన ఆఖరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొంటుందని రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో పి.ఏ. సీ.ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులెవ్వరు దళారుల చేతిలో మోసపోవద్దు- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం వరికి మద్దతు ధరతో పాటు రూ .500/- బోనస్ ఇస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా త్వరితగతిన కాంటాలు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మాజీ ఎఎంసి చైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుల్ల రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లతీగల రవి, కొత్తపెల్లి టెంపుల్ చైర్మన్ కమ్మగోని సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి బచ్చన్న గౌడ్, కొండేటి జోసప్ ,కాంగ్రెస్ సీనియర్ , నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

జఫర్ ఘడ్, నవంబర్ 24, మేజర్ సూర్య న్యూస్: మహిళల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య సురేష్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లో మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా రేగడి తండ గ్రామపంచాయతీలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా సురేష్ మాజీ సర్పంచ్ భూక్య పార్వతి రవితో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ఈ



క్రమంలోనే ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో నీ కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. మహిళల గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నమని పేర్కొన్నారు. ఆడబిడ్డలకు చీరే సారే ఇచ్చి గౌరవించుకోవడం తెలంగాణ సాంప్రదాయమని కాబట్టి ప్రభుత్వం మహిళలకు ఇంద్ర మహిళ శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ



కార్యదర్శి బోనగిరి రాజేశ్వరరావు, మండల సృజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల్ల మోహన్ రావు, మాజీ వార్డు సభ్యులు కుక్కల సారంగం, ఉల్లి శివరాజు, భూక్య రవి, కీమా వివిధ గ్రూపుల మహిళా సంఘాల సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 26 న భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ, కరపత్రాల ఆవిష్కరన



వెంకటాపురం నూగూరు నవంబర్ 24 సూర్యా మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ ఆవరణ లో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నవంబర్ 26 న భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ,కరపత్రాల ఆవిష్కరించిన , భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు రాజ్యాంగ పై జరిగే దాడులను, పురస్కరించుకొని,జరగబోయే భారీ బహిరంగ ర్యాలీని, సభను మండలం లోని ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనార్టీ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, రాజ్యాంగం పై బీజేపీ జేసే కుట్రలను తిప్పికొట్టాలని ,26 న జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా,మండల నాయకులు. కోరుతున్నారు

## క్రీడాలు దేహదారుఢ్యం మేధశక్తిని పెంపొందిస్తాయి

**కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**



వర్ధన్నపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : కీడ్రాలు మానిసిక ఉల్లాసం, దేహదారుఢ్యంతో పాటు మేధశక్తిని పెంపోదిస్తాయని కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో పద్మశాలి యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు పెదూరి రాజ్ కుమార్, చెన్న శ్రీధర్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును ఈగ మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యవకులు క్రీడా రంగంలో రాణించాలని, వర్ధన్నపేట నుండి జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాలలో పాల్గొని విజయం సాదించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా కారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందిని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీలువేరు కుమారస్వామి, పెద్దూరి సంజీవరావు, తుమ్మల యాకయ్య, గోశాల అనిల్, సంకినేని వెంకట్, దరయ్య, సారంగపాణి, జనార్ధన్, పాశికంటి రాంచందర్, గోక శ్రీనివాస్, సిలువేరు రాజుకుమార్, చిప్ప వెంకటేశ్వర్లు, చిదిరాల కేదారి, తదితరులు పాల్గోన్నారు.



# వెంకట్రావు పెల్లి ల్యాబర్తి గ్రామాలలో ఇందిరమ్మ చీరలను పంపిణీ

## ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే ఉద్దేశముతో సీఎం.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు సోమవారం వర్ధన్నపేట మండలంలోని, వెంకట్రావు పెల్లి , ల్యాబర్తి గ్రామలలో వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ లు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.మహిళా ఉన్నతే-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇంతకుముందు ప్రభుత్వములో మహిళలకు ప్రాధాన్యత ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారని, కానీ ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ




రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల కల్పన ఇవ్వడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం,మండల సమైక్య అధ్యక్షురాలు తక్కలపెల్లి ప్రమీల దేవి,గ్రామ మహిళా అధ్యక్షురాలు బొల్లం మణెమ్మ,చిదుముల్ల భాస్కర్ ,ఎండి వలి పాషా,సంకినేని దేవేందర్ రావు, మడత ప్రశాంత్ గౌడ్,మాజీ టెంపుల్ డైరెక్టర్ బండ సరిత,ఎర్రం లక్ష్మీనారాయణ,అడ్డగట్ట రాములు,ఎస్సీ సెల్ గ్రామాషాక సంకినేని గంగరాజు,గౌట్టం భాగ్యమ్మ, మడి ద బిక్షపతి, అడ్డగట్ట సోమన్న,రావుల రవి,మిట్టపల్లి రమేష్,రావుల గంగయ్య,జడ రాజు,బొల్లం కుమార్,గొలుసుల మహేందర్,ఆకులపెల్లి డీలర్ వెంకటయ్య, ఆకుల పెల్లి చేరాలు,కొయ్యేటి కుమార్,మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, కాకర్ల ఎల్లయ్య,ఏనుగుల సోమయ్య,ఖమ్మంపాటి సంపత్,చిదుముల్ల నాగరాజు, బత్తినీ సంతోష్,సంకినేని జీవన్,రాయపురం శ్రీకాంత్,పత్తి పవన్,ఆకులపెల్లి శ్రీకాంత్,ముండ్లపెల్లి బన్నీ,చిదుముల్ల రాహుల్, మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన సిసి రోడ్

వెంకటాపురం నూగూరు నవంబర్ 24 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం, మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో మండల పరిషత్ కార్యాలయం, ఎదురుగా బీసీ మర్రిగూడెం వెళ్లే సిసి రోడ్డు నిత్యం మురికి నీళ్లతో. నిండుకొని వాహనదారులకి కాలినడకన వెళ్లే వారికి అత్యంత ప్రమాదకరంగా మారిన రోడ్డు, ఈ రోడ్డుపై మురికి నీళ్ల నిల్వ , ఉండడం వల్ల రోడ్డు ఇరువైపులా నివసిస్తున్న కుటుంబాలకు రకరకాల వ్యాధులు బారిన పడుతున్నారు. విషయంపై ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ, భద్రాచలం నియోజకవర్గ ఎం.ఎల్.ఎ తెల్లం వెంకట్రావు మెమోరాండం ఇచ్చి వివరించడం జరిగింది, ఎమ్మెల్యే మాట్లాడుతూ, వెంకటాపురం ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తో ఈ సమస్యని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని మాట్లాడడం జరిగింది.



# మహిళా ఉన్నతే సమాజ ప్రగతి దేశ పురోగతి

## కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ

వర్ధన్నపేట నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే మా ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్న నల్లవెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటకాయల దిలీప్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల దేవేందర్ లు అన్నారు సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు బలంగా ఉంటేనే జాతి నిర్మాణపు పునాదులు బలంగా ఉంటాయన్నారు. మహిళా సంఘాల్లో చేరేలా మహిళలను ప్రోత్సహించాలన్న ప్రభుత్వం మహిళలకు అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు అంబాల యాకాంత, పూర్గుజ్జ కవిత, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు, సీనియర్ నాయకులు జక్కి గోపాల్, బిర్రు సురేందర్, మరుపట్ల ప్రశాంత్, బిర్రు దిలీప్, ఎం.డి జాఫర్, బిర్రు గోపాల్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బిర్రు మధు, యూత్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆర్రేలి నాగరాజు, అధికారులు ఏపీఎం రమణాచారి, గ్రామ



పంచాయతీ కార్యదర్శి ఎస్.కె హుస్సేన్, సిసి పిన్నింటి రేణుక, వివోఏ బిర్రు దయాకర్, కొండేటి సుమన్, తాటికాయల లావణ్య, ఆకారపు అనిత, వివో అధ్యక్షులు నిమ్మానీ కల్పన, దొమ్మటి స్వాతి, ఆకారపు వసంత, మహిళ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలలో బీసీలకు అన్యాయం

## టిఆర్‌పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్

కాటారం, నవంబర్ 24, మేజర్ సూర్య న్యూస్: రానున్న సర్పంచ్ ఎన్నికలలో కాటారం సబ్ డివిజన్లోని ఐదు మండలాల్లో నిర్వహించే ఎన్నికలలో బీసీ కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక గతంలో ఉన్న 24 శాతం రిజర్వేషన్ కల్పించకపోవడం దారుణమని అన్నారు. గత రెండు రోజుల క్రితం స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏడు గ్రామపంచాయతీలో ఉన్న పలిమెల, మహ ముత్తారం, మహాదేవపూర్ మండలంలో ఒక్క బీసీ రిజర్వేషన్ కల్పించక పోవడం, బిసి కులస్తులకు అన్యాయం చేసినట్లు అని ఆరోపించారు. భూపాల్ పల్లి జిల్లాలో బీసీలకు పాత రిజిస్ట్రేషన్ ప్రకారం జరగలేదని కాంగ్రెస్ పార్టీ నాయకుల కోసం అధికారులు రిజర్వేషన్లు మార్చారని ఆరోపించారు. ప్రతి మండలంలోని బీసీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల



నాయకులు ఈ రిజర్వేషన్ వ్యతిరేకించాలని అన్నారు. ఈ జాబితాను తక్షణమే సవరించి బీసీలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో అధికార పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బీసీలకు సరైన విధంగా రిజర్వేషన్ కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇందిరమ్మ చీరల పంపిణీ



### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్‌ప్రజా ప్రభుత్వంలో ఇంటింటికి ఇందిరమ్మ చీరలను అందించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఇందిరమ్మ చీరలను ఆదివారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మండల కేంద్రంలో ప్రారంభించగా.సోమవారం మండలంలోని గ్రామాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ ఎంపేడు గ్రామంలో ఆదర్శ గ్రామ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ,మండలంలోని ప్రతి ఇంటికి ఇందిరమ్మ చీరను అందిస్తామని,ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని,అనంతరం తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను అందిస్తామని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. వివో అధ్యక్షురాలు కోటగిరి స్వర్ణలత. సి ఎ బండ నవత.ఉపాధ్యక్షురాలు కూర రమా రెడ్డి.కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపెల్లి పోశాలు.నాయకులు పొనగంటి రమేష్.దేశిని మొగిలి.గాజర్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆడపడుచులకు చీరల పంపిణీ



పలిమెల నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ఆడపడుచులకు సోమవారం రోజున చీరల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ' మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి' కార్యక్రమం కింద ఆడపడుచులకు చీరల పంపిణీలో భాగంగా మండల కేంద్రంలోని ఇంద్ర క్రాంతి పథం కార్యాలయంలో మండల సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల గ్రూపుల మహిళలకు చీరాల పంపిణీనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి పవన్, మండల సమాఖ్య అధ్యక్షులు స్వరూప, ఏపీఎం రాంబాబు, మహిళా గ్రూపు సంఘాల అధ్యక్షులు, మహిళలు పలువురు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికలతో యాసంగి యూరియా సిద్ధం

### జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ వెల్లడి

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 24 (మేజర్ న్యూస్): జిల్లాలో యాసంగి వరి సాగుకు అవసరమైన యూరియాను ప్రణాళికలతో సిద్ధం చేసుకుని ఉన్నామని జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. బుధవారం సూర్య ప్రతినిధితో ఆయన మాట్లాడారు. రబిలో జిల్లా వ్యాప్తంగా 80 వేల ఎకరాలలో వరి సాగు అవుతుందని ప్రాథమికంగా అంచనాలు చేశామని ఇందు కోసం 11వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని అంచనాలు సిద్ధం చేశామని ఇప్పటికే 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధంగా ఉందని తెలిపారు. ములుగు జిల్లాకు 17 వేల మెట్రిక్ టన్నుల యూరియా అలాట్మెంట్ జరిగిందని, రైతుల అవసరాలు తగ్గట్టు ముందస్తుగా సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. గతంలో పోల్చితే జిల్లా వ్యాప్తంగా వరి దిగుబడి తగ్గిందని వర్షాల కారణంగానే దిగుబడి గణనీయంగా తగ్గింది అన్నారు. ప్రతి ఎకరాకు సాలిన మూడు క్వింటాల ధాన్యం దిగుబడి తగ్గిందని అయితే పూత దశలో వరుసగా వర్షాలు రావడంతో ఈ సమస్య తలెత్తిందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో అన్ని విధాల సహకారాలు అందించేందుకు జిల్లా వ్యవసాయ శాఖ సిద్ధంగా



ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## నూతన డిసిసి అధ్యక్షుని సన్మానించిన కాటారం కాంగ్రెస్ నాయకులు



కాటారం, నవంబర్ 24, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా బట్టు కర్ణాకర్ నియమితులయ్యారు. కాగా వారిని సోమవారం కాటారం కాంగ్రెస్ నాయకులు భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ మాట్లాడుతూ బట్టు కర్ణాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడికి డిసిసి అధ్యక్షులు నియమించినందుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి, సిహెచ్ తిరుపతిరెడ్డి, మంత్రి నరేష్, గోమాస మధు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా నర్సింగారావు బాధ్యతల స్వీకరణ

జఫర్ ఘడ్, నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: జఫర్గడ్ మండల వ్యవసాయ అధికారిగా కుసుంబ నర్సింగారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వ్యవసాయధికారి రైతు శిక్షణ కేంద్రం రాజేంద్ర నగర్ నుండి డిప్యూటేషన్ పై మండల వ్యవసాయధికారిగా బాధ్యతలు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప మండల రైతుసోదరులకు అందరికి అందుబాటులో ఉంటూ కేంద్ర, రాష్ట్ర పథకాలను రైతుసోదరులకు తెలియచేస్తానని అందజేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

### - కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ధర్నా




ములుగు, నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ములుగులో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ మహేందర్ జీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలైన ఐకేపీ, పీఏసీఎస్, జీసీసీ, బజార్ ముఠా హమాలీ, సివిల్ సప్లై తదితర హమాలీలందరికీ మేనిఫెస్టోలో ఇచ్చిన విదంగా వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్మికులు లారీలు లోడ్ చేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు బస్తాలు మీద బడి గాయాలవడం, చనిపోయిన సంఘటనలతో ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. వెంటనే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. హమాలీలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, చిన్ని, స్వామి, సారయ్య, బాలరాజు, రాములు, శ్రీధర్, లక్ష్మణ్, రమేష్, అనిల్, శేఖర్, సదయ్య, కుమార్, ఐలయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

## దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడానికే నాలుగు లేబర్ కోడ్ లు

## కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

## రద్దు కు దశలవారీగా పోరాటాలు

## ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి రమేష్




భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందనిదేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే నూతనంగా నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ అన్నారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య స్మారక భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక సంఘాల ప్రమేయం లేకుండానే కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడులను ఏర్పాటు చేయడం యావత్ కార్మిక లోకానికి తీరని నష్టమని అన్నారు. బీహార్ ఎన్నికల్లో బిజెపి కూటం గెలవడంతో రెక్కలొచ్చిన పక్షులాగా ఈ కార్మిక చట్టాలను దేశ కార్మికులపై రుద్దిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులు బ్రాహ్మణుల కు సంబంధించిన పార్టీ అని,పార్లమెంట్లో పని చేసే ఎంపీలంతా ఆ వర్గాలకు పెట్టుబడిదారులకు ప్రయోజనం కల్పించే విధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల కాలంలో ఎల్ఐసి కి సంబంధించిన 32,000 కోట్ల ఎల్ఐసి డబ్బులను ఆదాని కంపెనీలో పెట్టుబడి పెట్టడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. సింగరేణి ప్రావిడెంట్ పండ్ దేశంలో ఉన్న బొగ్గు బ్లాక్ లన్ని ఆదాని, అంబానీలకు కట్టబెట్టిందని ఈ నూతన కోడ్ ల వల్ల కార్మికులు కోర్టులకు వెళ్లే అవకాశం లేదని కార్మికులు సమ్మె చేసి తన హక్కులను సర్వం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. సమస్యలపై కార్మికుల ప్రశ్నించడానికి ఆస్కారం లేకుండా కార్మికుల యొక్క హక్కులైన బేర సారాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. అదేవిధంగా జీతభత్యాలు, వేజ్ బోర్డు లాంటివి కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. బిజెపి అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 26న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బి ఎం ఎస్ తప్ప భారీ ప్రదర్శనలకు ఆందోళనలకు పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యానికి మెమోరండాలు ఇవ్వడం జరిగిందని, సింగరేణి కార్మిక వర్గం దేశీయ, కార్మిక వర్గంఒక్కటవ్వాలని ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని వెనక్కి తీసుకునే విధంగా జరగబోతున్న అన్ని పోరాటాల కార్మికులు, కార్మిక సంఘాలన్నీ సంఘీభావంగా సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉందని కార్మిక కోడ్ లను వెనక్కి తీసుకునే అంతవరకు దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రమేష్ హెచ్చరించారు. సింగరేణి వ్యాప్తంగా 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, మెమోరండం అందజేసి సాయంత్రం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా ఉంటుందని, కార్మిక వర్గం 26న జరిగే ఆందోళన పోరాటాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఏఐటీయూసీ సిపిఐ నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాథరాజు సతీష్, జోసఫ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారం దేవతలను దర్శించుకున్న నూతన ఎస్పీ

## మేడారం పరిసరాల పరిశిలన

తాడ్వాయి నవంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసి ఆరాధ్య దైవాలుగ వెలసిన మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల గద్దెలను ములుగు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రామ్ నాథ్ కేకన్ సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివాసి సంస్కృతి ఆచార సంప్రదాయాల ప్రకారం అమ్మవార్ల గద్దెలపై పసుపు, కుంకుమ,బంగారం, బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు మొదట మేడారం పూజారులు దేవాదాయ శాఖ అధికారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు.అనంతరం అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు.స్థానిక పోలీస్ అధికారులతో జాతర పరిసర పరిసరాలు మేడారం,కాల్వపల్లి, కన్నెపల్లిలో పర్యటించారు.ఆయన వెంట స్థానిక పోలీస్ అధికారులు డిఎస్పి రవీందర్, పసర సిఐ దయాకర్, యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, సివిల్స్ సిఆర్పిఎఫ్ పోలీసులు సిబ్బంది తదితరులున్నారు.



## సర్పంచు రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగింది



స్టేషన్ ఘనపూర్,నవంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య): సర్పంచుల రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని అదనపు స్థానాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీసీ నాయకులు స్థానిక ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించి ఇప్పుడు కేవలం 18 శాతం కల్పించడం భాదా కరమన్నారు.42 శాతం అని మాయమాటలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని మండిపడ్డారు.జిల్లాలో 18 శాతం కు పరిమితం చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. జిల్లాలో మొత్తం 280 గ్రామ పంచాయతీలకు 100 శాతం గ్రామపంచాయతీలు 39 శాతం ఉండగారిజర్వేషన్లు ప్రకారం బీసీలకు వచ్చిన గ్రామపంచాయతీలు 45 మాత్రమేనని తెలిపారు.బీసీలకు 27 శాతం రిజర్వేషన్ సర్పంచులు స్థానాలు కేటాయించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు రమేష్,పెసరు సారయ్య, అంబటి కిషన్ రాజు,బంగ్లా శ్రీనివాస్,పొన్న చిన్న శ్రీనివాస్,గట్టు కొటేశ్వర్, గడ్డం రాజు, పులి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను పునః పరిశీలించాలి

### బీసీ జేఏసీ మండల కన్వీనర్ నేరేల్ల రామకృష్ణ గౌడ్

టేకుమట్ల నవంబర్ 24 మేజర్ న్యూ సూర్య: రాబోయే గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అధిక స్థానాలు కేటాయించాలని కోరుతూ సోమవారం జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు బీసీ జేఏసీ టేకుమట్ల మండల కన్వీనర్ నేరెళ్ళ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రాజకీయంగా ఎదగకుండా అనగదొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. తాజాగా విడుదల చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అధిక స్థానాలను కేటాయించలేదని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తున్నట్లు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం కంటే తక్కువ రిజర్వులను కేటాయించడం జరిగిందన్నారు. బీసీలకు అధిక స్థానాలు కేటాయించే వరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ ని కలిసి రిజర్వేషన్లను గురించి వివరించడం జరిగిందని ఆయన అన్నారు. టేకుమట్ల మండలంలో మొత్తం 198 వార్డు స్థానాల్లో కేవలం 53 స్థానాలను బీసీలకు కేటాయించడం జరిగిందని, రిజర్వేషన్ల పెంపు కోసం పునః పరిశీలన చేయాలని జాయింట్ కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. దాదాపు 80 శాతం ఉన్న బీసీ కాలనీలో సైతం జనరల్ గా కేటాయించడం బాధాకరమని బీసీ జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఎన్నికల షెడ్యూల్ రాకముందే తప్పులను సవరించి, బిసి స్థానాలు పెంచాలని బీసీ జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రాధాన్యత

## - ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్
## - చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే




కేసముద్రం నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం కేసముద్రం ఎంపీడీఓ కార్యాలయం నందు చేపట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, భూ మాతకు ఉన్నంత ఓపిక మహిళలకు ఉంటుందని, మహిళలు చదువులో రాణిస్తే ఆ కుటుంబం బాగుపడుతుం దని, మహిళల ప్రగతి దేశ ప్రగతి అని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టిబొమ్మలకు కట్టేవారని, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తుందని తెలిపారు. చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదని, మహిళల పట్ల ప్రభుత్వం మనసులోని గౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే మురళి నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహీందర్ రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, టీపీసీసీ మాజీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్. మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అయుబ్ ఖాన్, మండల తహశీల్దార్ వివేక్, ఎంపీడీవో క్రాంతి, మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న, గండి శ్రీనివాస్ తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# డీసీసీ నూతన అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అల్లం గణేష్ యాదవ్



కేసముద్రం, నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్ ను సోమవారం యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిలు జిలుగుల భాస్కర్ యాదవ్, తోట అఖిల్ పటేల్, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు కోదండ పాణి, కాట్రేవుల హరి కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లేపెల్లి మహేందర్, ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా అరుణ్, పాల ముకేష్, బానోత్ అభిషేక్ తదితరులు ఉన్నారు.

# ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ పై అవగాహన సదస్సు

## -మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య నవంబర్ 24. మండలంలో ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ పై అవగాహన సదస్సు సోమవారం మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ దీపిక, మండల విద్యాధికారి దేవేంద్ర చారి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అర్హులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2025-26సంవత్సరానికి సంబంధించి ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు స్కాలర్షిప్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలని పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు శుక్రవారం సూచించారు. షెడ్యూల్డ్ కులానికి చెందిన 5 నుండి 10 తరగతి చదువుచున్న విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం 5-8వ తరగతి వారికి రెండు లక్షలు, 9-10 వ తరగతి వారికి రెండు లక్షల యాభై వేలు ఉండాలన్నారు. దరఖాస్తుదారులు సమర్పించ వలసిన ధ్రువ పత్రాలు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవపత్రం, స్టడీ కండక్ట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ అకౌంట్ దరఖాస్తు చేసుకునే వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతే సమాజ ప్రగతి

## - మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం, నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మహిళల ఉన్నతే సమాజ ప్రగతి, దేశ పురోగతి అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కల్వల గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా మహిళలందరికీ ఒకే రకమైన, నాణ్యమైన చీరలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మార్కెట్ చైర్మన్ గఝట సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, ప్రత్యేక అధికారి బండారు నరేందర్, బొడ్డు బిక్షం, కోమాకుల జయేందర్, బొగ్గుల చంద్రం, గ్రామ సంఘ అధ్యక్షురాలు మాందాటి కళావతి, జల్లె రజిత ,మూల లావణ్య, లింగాల కవిత ,బోగోజు శిరీష ,పూణ పద్మ, ప్రమీల కొమ్మాల పద్మ, గండి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చీరల పంపిణీతో మహిళలను మోసం చేస్తున్నారు

## - పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మండల యువజన అధ్యక్షులు దేశగాని సతీష్ గౌడ్




కొడకండ్ల నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) గత పదేళ్లుగా కెసిఆర్ బతుకమ్మ చీరలు ఇచ్చారని, గత రెండేళ్లుగా ఇవ్వకుండా ఇప్పుడు ఎన్నికల నేపథ్యంలో ఇందిరమ్మ పేరుతో చీరల పంపిణీ చేస్తూ మహిళలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రతి నెల మహిళలకు 2,500 లు ఇస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని మరిచిందని, చీరలతో పాటు రెండేళ్లలో రావలిసిన 2500 ల చేయూత, పెన్షన్ బకాయిలు. ఆసరా పెన్షన్ 4000 లు బకాయిలు మీ ఇంటి ముందుకు ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నీలదీయండి. ఎన్నికలు ఉన్నందునే రేవంత్ రెడ్డి మహిళలకు చీరలు పంచుతున్నారు. లేకుంటే ఒక్క జాకెట్ ముక్క కూడా ఇచ్చేవాడు కాదు. ఇంకో విషయం ఏందంటే ప్రతి మహిళా సంఘంలో చీరా ఉండాలి అని కూడా తెలియజేశారు అలాగే సంఘంలో లేని వారికి కూడా చీరే తీయాలి అని చెప్పడం జరుగుతుంది.

# బాధిత కుటుంబానికి పరామర్శ

## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



దంతాలపల్లి, నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన పొన్నొటి పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సోమవారం పరామర్శించారు. పద్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబానికి భరోసా కల్పించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బట్టు నాయక్, పొన్నోటి బాలాజీ, ఎల్లు శ్రీనివాస్ రెడ్డి నెమ్మది యాకయ్య, జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మహిళలు దేశభవితకు ఆదర్శం

## - చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్





నెల్లికుదురు,నవంబర్,24 మేజర్ న్యూస్ (సూర్య):- మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీలేదని కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే మాప్రజా ప్రభుత్వప్రధాన లక్ష్యమనిమహబూబాబాద్ నియోజ కవర్గ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని మయూరి ఐకెపి సెంటర్ ఆవరణంలో మయూరి మండల సమైక్య ఆధ్వర్యంలో ఇందిరామహిళశక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షులుగా మండల సమైక్య అధ్యక్షురాలు సునీత అధ్యక్షతన వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాల్గొని చీరలను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని, భూ-మాతకు ఉన్నంత ఓపిక మహిళలకు ఉంటుందని, మహిళలు చదువులో రాణిస్తే ఆ కుటుంబం బాగుపడుతుందని, మహిళల ప్రగతి దేశ ప్రగతి అని అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఇచ్చిన బతుకమ్మ చీరలను మహిళలు పంట చేనుల వద్ద కట్టేవారని, ప్రస్తుతం నాణ్యమైన చీరలను మహిళలకు పంపిణీచేస్తున్నామని,చీరల పంపిణీతో చేనేత కార్మికులకు కూడా ఉపాధి లభించిందని, రాష్ట్ర ఆర్థికపరిస్థితిని గాడిలో పెడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. మన నీళ్లు,నిధులు, నియామకాలకోసం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు కేసీఆర్ పాలించి అప్పుల కుప్పగామార్చాలని, కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను దోచుకుందని, కేటీఆర్, కవిత, హరీష్రావులకు వేల ఎకరాల భూములు, ఫామ్ హౌస్ లు ఎలా వచ్చాయని ఎమ్మెల్యే ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు పనిచేస్తూ ప్రతి ఒక్కరిని కలుస్తున్నారని, కేటీఆర్అహంకారంతో సీఎం రేవంత్ రెడ్డిపై ఏకవచనంతో వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మహిళల పేరు మీదుగానే ఇస్తున్నామని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమపథకాలనుఅర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్ధి పొందాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆడబిడ్డల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి మంది మహిళలను కోటీశ్వర్ల నుచేయడమే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరామహిళా శక్తి ద్వారా పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల నిర్వహణ, ఆర్టీ సి బస్సులకు యజమానులు చేయడం, వంటి స్వయం ఉపాధి రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నది.అంతేకాకుండా ఆడబిడ్డల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రూ.500కిగ్యాస్ సిలిండర్లు లాంటి అనేకపథకాలను అందిస్తున్నది మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ఆఫీసర్ మరియన్న, తాసిల్దార్ చందా నరేష్ ,డిపిఎం శ్రీకాంత్ఏపీఎం పి నరేంద్ర కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షులు ప్రభాకర్,మండల నాయకులు ఆకుతోట సతీష్,ఐట్ల దేవేందర్ రెడ్డి, వెన్నంక్రాంతి, మండల యూత్అధ్యక్షులు రాజేష్, సీసీలు మండల సమైక్య పాలకవర్గ సభ్యులు కార్యదర్శి రజిత కోశాధికారి ఆరిఫాఅన్ని గ్రామ సంఘాలకు సంబంధించిన గ్రామ సంఘం అసిస్టెంట్లు అన్ని గ్రామాలస్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన మండల కమిటీ ఎన్నిక





దోర్నకల్ నవంబర్ 24: మేజర్ న్యూస్ (సూర్య) దోర్నకల్ మండల 12వ మహాసభలో టీఎస్ యూటిఎఫ్నూతన కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది మండల అధ్యక్షులుగా ఎం.డి అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శిగా ఎం శివప్రసాద్, ఉపాధ్యక్షులు రామ కృష్ణ,అనిత కోశాధికారిగా లక్ష్మిప్రసాద్ కార్యదర్శులు వరలక్ష్మి,శాంతకుమారి,బుచ్చయ్య,అజయ్ సింగ్, సీతా రామా రావు, సందీప్, ఆడిట్ కమిటీ కన్వీనర్లుగా సీతారా ములు, రాజు, జిల్లా డెలిగేట్స్ గా వివేక్,ఎస్.కే.సాహెబ్అలీ ,శంకర్, సోమనబోయిన. శ్రీనివాస రావు, సురేష్ కాంప్లెక్స్ కన్వీనర్లుగా ముల్కలపల్లి అమీన్, దోర్నకల్ అమీనాబి,చిలుకోడు సతీష్ ఎన్నికైనారు ఈ ఎన్నికకు రాష్ట్ర కార్యదర్శి మల్లా రెడ్డి, జిల్లాఅధ్యక్షులు మురళీకృష్ణ హాజరుకాగా ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు నామా వెంకటేశ్వర్లు వ్యవహించారు.ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులుఅబ్దుల్ అజీజ్,శివ ప్రసాద్ లు మాట్లాడుతూ తిరిగి నాలుగోసారి ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు మండలకమిటీ తరపున ధన్యవాదములు తెలిపారు

# టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా వెంకన్న,వంశీకృష్ణ





దంతాలపల్లి,నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన యుటిఎఫ్ మండల మహాసభను ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ హాజరుకాగా 2025. - 26 సంవత్సరానికి గాను ఎన్నికల అధికారిగా ఈదురు రమేష్ ఆధ్వర్యంలో మండల యూటీఎఫ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా వెంకన్న ,ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షులుగా భూక్యా పార్వతీ రాథోడ్,అంధె చిరంజీవి,కోశాధికారిగా రాపోలు విజయ్ కుమార్,కార్యదర్శులుగా కొండేటి భవానీ,మంగళంపల్లి రజిత,ఊడుగుల లింగయ్య,రవి కుమార్,పులి అనిల్,ఎఫ్డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ధర్మారపు రమేష్,ఆడిట్ కమిటీ కన్వీనర్ రామారావు,ఆడిట్ కమిటీ సభ్యులు అనిల్ కల్చరల్ కమిటీ కన్వీనర్ రమేష్,కల్చరల్ కమిటీ సభ్యులు సుమతి,వివోటి పత్రిక కన్వీనర్ సోమయ్య ముప్పారం కాంప్లెక్స్ కన్వీనర్ రమేష్ దంతాలపల్లి కాంప్లెక్స్ కన్వీనర్ యాకస్వామి,ఎంజెపి మండల కన్వీనర్ అశోక్,ఏహెచ్ఎస్ మండల కన్వీనర్గా బొంధ్యాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఈదురు రమేష్ గారు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో నర్సింహాలపేట మండల బాధ్యులు వెంకటేశ్వర్లు,లింగరాజు మరిపెడ మండల కోశాధికారి కొండ యాకయ్య,యుటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మార్క వెంకన్న, కొమ్ము నాగయ్య

దంతాలపల్లి,నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ల మండల నూతన కమిటీని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మార్క వెంకన్న ఉపాధ్యక్షులు బండారి విజయ, ప్రధాన కార్యదర్శి కొమ్ము నాగయ్య,కోశాధికారి వెంకన్న,గౌరవ సలహా దారులు గా ఎర్రం శంకర్,మిడతపల్లి జగన్,కార్యవర్గ సభ్యులు ధర్మారపు సత్తయ్య,మిడతపల్లి సహదేవ్,మల్లయ్య లను ఎన్నుకున్నారు.









# డీసీసీ అధ్యక్షురాలిని కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి

## - భూక్యా ప్రవీణ్ నాయక్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 24 మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డాక్టర్ భూక్యా ఉమా మురళినాయక్ ని నియమించిన సంగతి తెలిసిందే. దీంతో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ దంపతులు స్వప్న,కుమార్తెలు హర్షిని, హాసిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రతి పేదింటి మహిళకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- తెలంగాణ మహిళల గౌరవానికి ఇందిరమ్మ చీరలు చారిత్రాత్మక ముందడుగు
- మహిళల గౌరవాన్ని పెంచే చారిత్రాత్మక కార్యక్రమం
- చీరల పంపిణీ ఒక స్కీం కాదు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



దంతాలపల్లి,నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి పేదింటి మహిళకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని,తెలంగాణ మహిళల గౌరవం, ఆత్మాభిమానాన్ని ప్రతిబింబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శ్లాఘనీయమైనదని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ సంస్కృతి, విలువలకు మరింత వన్నె తెచ్చే విధంగా ఉన్నదని,ఆడబిడ్డకు సారె పెట్టి గౌరవించడం మన సంప్రదాయం. ఆ విలువలను రాష్ట్ర ప్రభుత్వం మరింతగా పెంచిందని, ఈ కార్యక్రమం ప్రతీ మహిళా హృదయానికి చేరే నిర్ణయం అన్నారు.ఇందిరా గాంధీ స్ఫూర్తితో ప్రభుత్వం చేపడుతున్న పథకాలు జీరో వడ్డీ రుణాలు,రు.500కి గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ ఉచిత ప్రయాణం,మహిళలకు బస్సుల యాజమాన్యం,మహిళల కోసం సోలార్ పవర్ యూనిట్లు ఇవన్నీ మహిళా సాధికారతకు దారితీసే బలమైన అడుగులు అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ఈ మహాసంకల్పం మహిళల ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తుందని,మహిళల పురోగతిలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని,చీరల పంపిణీ ఒక స్కీమ్ కాదు,మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక,ప్రతి మహిళకు గౌరవం అందేలా ప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమం రాజకీయ పరంగాని కాదు మహిళల పట్ల చూపుతున్న ప్రేమ, శ్రద్ధ, ఆప్యాయతకు నిర్వచనం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు.డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, ఏఎంసి వైస్ చైర్మన్కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ బట్టు నాయక్,పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, నాయకులు లింగారెడ్డి,గురుపాల్ రెడ్డి,కసిరెడ్డి నవీన్ రెడ్డి,శంకర్,నెమ్మది యాకయ్య,రామన్న,మల్లం శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్స్ పై అవగాహన సదస్సు

## - తహసిల్దార్ నాగభవాని

గూడూరు నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ) సోమవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల తహసిల్దార్ నాగ భవాని అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం 5వ తరగతి నుండి 10 వ తరగతి ఎస్సీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతున్న ప్రీమెట్రిక్ స్కాలర్ షిప్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ నాగ భవాని మాట్లాడుతూ 5వ తరగతి నుండి 8వ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ బాలురకు విద్యార్థులకుసంవత్సరానికి 1000 రూపాయలు బాలికలకు 1500 రూపాయలు 9 వ తరగతి 10 వ తరగతి ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు డేస్కాలర్లకు 3500 రూపాయలు హాస్టలర్స్ కు 7000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని అన్నారు అనంతరం మండల విద్యాశాఖ అధికారి జె రవికుమార్ మాట్లాడుతూ ఈ స్కీమ్ కి సంబంధించిన అర్హతలు 1. ఆదాయం ధృవీకరణ పత్రం 5 నుండి 8 తరగతుల వారికి వార్షిక ఆదాయం 2,00,000 రూపాయలు 9 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక ఆదాయం 2,50,000 రూపాయలు ఆదాయం లోపు ఉండాలని 2. ఆధార్ కార్డు 3. కుల ధ్రువీకరణ పత్రం 4. బ్యాంక్ అకౌంట్ తో విద్యార్థులు చదువుతున్న స్కూలుకు కేటాయించిన లాగిన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ లు ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# నూతన డీసీసీ అధ్యక్షురాలిని కలిసిన బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 24 మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్ ని నియమించిన సంగతి తెలిసిందే.దీంతో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పార్టీని మునుముందు రోజుల్లో పెద్ద ఎత్తున బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతూ జిల్లా ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని మూల మధుకర్ రెడ్డి కోరారు.వారితో పాటు ఈ కార్యక్రమంలో సోసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,తిరుమల చంద్రారెడ్డి,రాస మల్ల నాగేశ్వరావు,తమ్మిశెట్టి వెంకటపతి,వీరబోయిన సంపత్,పగడాల శ్రీనివాస్,ఏనుగుల రాకేష్,,ఎస్కే బాషా,చెరుకుపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య



పెద్దవంగర: నవంబర్ 24: (సూర్య న్యూస్): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని బొమ్మకల్లు, ఆర్కే తండ, పోచంపల్లి, పడమటి తండా, జయరాం తండా, గ్రామ పంచాయతీల పరిధిలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలను నిర్వహించిన సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మాయమాటలతో రైతులకు ఎగనామం పెట్టి, అరచేతిలో వైకుంఠం చూపుతున్న ప్రభుత్వ పనితీరును ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, రైతులకు ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు రూపంలో మలుచుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, గ్రామ ఇన్చార్జీలు వేముల రఘు, రాసాల సమ్మయ్య, మహంకాళి దయాకర్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు ఎరసాని రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్, ఆంగోత్ సీతారామ్ నాయక్,మాజీ సర్పంచులు సాయిలు, రాజేందర్, మాజీ ఎంపీటీసీలు వెంకటరామయ్య, రామ్మూర్తి, నాయకులు గిరిగాని ఐలయ్య, ధరావత్ రమేష్, భానోత్ సోమన్న, దుంపల సమ్మయ్య, అంజి, శక్రు, మైబు, శోభన్, మధు తదితరులు ఉన్నారు.

# కమ్యూనిస్టులతోనే ఆర్థిక సమానత్వం

- కమ్యూనిస్టులను గెలిపిస్తేనే సమగ్ర గ్రామాల అభివృద్ధి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



పాలకుర్తి నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రపంచ మానవాళి అభివృద్ధికి ఆర్థిక సమానత్వం కావాలంటే కమ్యూనిస్టులు తోనే సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు.సోమవారం పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం అధ్యక్షత వహించగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారన్నారు.ప్రపంచంలో ఉన్న పెట్టుబడిదారీ దేశాల ద్వారా ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకు క్షీణించి పోతుందని అన్నారు. ఈ ఆర్థిక మాధ్యం నుండి దేశాలు బాగు పడాలంటే కమ్యూనిజం సోషలిజమే అసలైన మార్గమని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల సమస్యలు పట్టించుకోకపోగా , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకత పాలన తో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ముందుకు రావడం లేదన్నారు. విద్య, వైద్యం ,ఉపాధి పేద ప్రజల ఇంటి స్థలాలు , ఇళ్ల పట్టాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చుటలో నిర్లక్ష్య వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు చట్టసభల్లో కమ్యూనిస్టులు బలంగా ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రయోజనం కొరకు సిపిఎం అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించేందుకు గాను గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత విజ్ఞాన మార్గం వైపు సాగాలి

- అంబటి నాగయ్య
- రాజ్యాంగ రక్షణ ప్రతి పౌరుడి ధర్మం: జేఏసీ నాయకులు




భీమదేవరపల్లి, నవంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): ప్రతి పౌరుడు రాజ్యాంగంపై అవగాహన పెంచుకొని, దాన్ని కాపాడేందుకు ముందుకు రావాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండలంలోని ఏకేవీఆర్ కళాశాలలో సోమవారం జరిగిన రాజ్యాంగ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాజ్యాంగ విశిష్టత, పౌరుల హక్కులు-బాధ్యతలు, రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆయన విద్యార్థులతో చర్చించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్య, విజ్ఞాన మార్గంలో నడవాలని సూచించారు. రాజ్యాంగాన్ని అర్థం చేసుకొని ఇతరులకు కూడా అవగాహన కల్పించే దిశగా ముందుకు సాగాలని కోరారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ "పాలకులను ప్రశ్నిస్తేనే ప్రజాస్వామ్యం మనుగడలో ఉంటుంది" అని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం సమాజ బాధ్యతగా పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి గుండె లాంటిదని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ప్రొఫెసర్ వీరన్న నాయక్, చెప్యాల ప్రకాష్, తూముల సదానందం, చుంచు ఐలయ్య, గాండ్ల పద్మ, రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి ఆశీర్వాదం, వేముల జగదీష్, నాగిళ్ల సారయ్య, నాగిళ్ల చందర్, సిద్ధమల్ల రమేష్, తిరుపతి, శేఖర్, సత్యనారాయణ, ఐలయ్య,తాడూరి చిరంజీవి, విద్యార్థులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న సభను విజయవంతం చేయండి



పాలకుర్తి నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం శివం గార్డెన్ లో జరగ బోయే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నియోజక వర్గ విస్తృత స్థాయి సభను దిగ్వి జయం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి సింగారపు రవీందర్, ఆపార్టీ మండల అధ్యక్షుడు చిలుకాని మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న పాల్గొంటారని వారు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, బహుజన రాజ్యాధికారం కోసం బీసీలను ఏకం చేయడం కోసం తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నీ బీసీ సమాజం పెద్ద ఎత్తున ఆదరించాలని, రాజ్యాధికారం దిశగా మనమందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పార్టీని బలోపేతం చేస్తూ, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలకు, రాజ్యాధికారం కేవలం తీన్మార్ మల్లన్న ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు.

# కల్లుగీత కార్మిక రణభేరి విజయవంతం చేయాలి

- 28న సూర్యాపేటలో భారీ బహిరంగ సభ



భీమదేవరపల్లి, నవంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): ఈనెల 28న సూర్యాపేటలో జరగనున్న భారీ బహిరంగ 'గీతన్నల రణభేరి' సభను విజయవంతం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర నాల్గవ మహాసభలకు ముందస్తుగా మండల,జిల్లా నాయకత్వం గ్రామాల వారీగా తిరిగి ప్రచారం ముమ్మరం చేస్తోంది. సోమవారం కొత్తకొండ గ్రామంలోని గీత కార్మికులతో జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రంజిత్ కుమార్ గౌడ్, మండల అధ్యక్షుడు బుర్ర సమ్మయ్య గౌడ్ సమావేశమై సభ ముఖ్యోద్దేశాలను వివరించారు. కొత్తకొండ గ్రామ సొసైటీ అధ్యక్షులు కిష్టయ్య, కార్యదర్శి కోతి రవి, సింగం సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో గీతకార్మికులు హాజరయ్యారు. సూర్యాపేటలో జరగనున్న కల్లుగీత కార్మిక రణభేరి సభకు మండలంలోని ప్రతి గీతకార్మికుడు హాజరై రాష్ట్ర మహాసభలను ఘనవిజయం చేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. అనంతరం మహాసభకు సంబంధించిన గోడపత్రికను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వల్లాల రాజమౌళి, మండల కార్యదర్శి గోపగోని సుమన్ గౌడ్, కార్యవర్గ సభ్యుడు నల్లగోని కనకయ్య పాల్గొన్నారు.

# జిసిడివో గౌసియా బేగం కు సన్మానం



దేవరుప్పుల నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిసిడివో గౌసియా బేగం విద్యాశాఖలో రిసోర్స్ గ్రూప్ సభ్యులుగా డిజిటల్ పాఠాల ప్రజెంటర్ గా మాడ్యూల్ ప్రశ్నపత్రాల తయారీతో పాటు గతంలో సైన్స్ అధికారిగా విశిష్ట సేవలు అందించి ప్రస్తుతం జిసిడివో గా చేసిన సేవలకు గుర్తింపుగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కడవెండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్ర రమేష్ ఏఎంవో శ్రీనివాస్ జిల్లా సైన్స్ అధికారి ఉపేందర్ నీర్మాల హరిజన కాలనీ ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ సింగరాజుపల్లి హరిజన కాలనీ ప్రధానోపాధ్యాయులు బాస్కుల అంజయ్య తాళ్ళపల్లి లక్ష్మణ్ అజ్మీర్ బీమా ఉపాధ్యాయులు అజ్మీర ఈర్య కొండ శ్రీనివాస్ శాడ రవి తదితర ఉపాధ్యాయ బృందం గౌసియా బేగం ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ చీరలు తెలంగాణలోని ప్రతి మహిళకు అందజేస్తాం



## - ఎమ్మెల్యే డా మురళీ నాయక్

గూడూరు నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ చీరలు తెలంగాణలోని ప్రతి మహిళకు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు సోమవారం రోజున మండల కేంద్రంలోని ఉదయశ్రీ మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చీరాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ చీరలను అందుకుంటున్న అక్కా చెల్లెల్లకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర మహిళలందరికి ఒక అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచుతున్నారని మీకు ఇచ్చే నాణ్యమైన చీరలతో మాకు గౌరవం పెరుగుతుందని గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని కాని మన సీఎం మాత్రం అలాంటి చీరలను కాకుండా మంచి నాణ్యమైన చీరలనే ఇస్తున్నారని మహిళలపై నిజమైన ప్రేమ ఎవరికి ఉన్నదో మీరే గుర్తెరగాలని ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు రేవంత్ సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని తెలియజేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 4500 ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు.ఏ పండుగలకో సన్న బియ్యం తినకూడదనే ఉద్దేశంతో ప్రతి పేదవాడికి ప్రతి నెల 6 కిలోల సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా ఇస్తున్నామని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ,, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలల్లో బాలికల కు స్కూళ్లు తెరిచిన వెంటనే స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎమ్మార్వో నాగ భవాని, ,మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మరి అన్న, డి ఆర్ డి ఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్,అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సుభాష్ చంద్ర, వాంకుడోత్ సునీత కొమ్మలు,ఉదయశ్రీ మండల సమాఖ్య అధ్యక్షురాలు భీమ గాని మయూరి,కార్యదర్శి బాదావత్ విజయ,అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వీరయ్య,సిసి లు యాలాద్రి, కుమారస్వామి, వెంకటయ్య,వీరస్వామి,జ్యోతి, పర్వీన్,ఎస్కె ఆశ, రోశమ్మ, జ్యోతి,కోటి మహిళా సంఘాల సభ్యులు వివోలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి


## - సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న

బయ్యారం మేజర్ న్యూస్,సూర్య ,నవంబర్ 24. బయ్యారం మండల కేంద్రంలోని మండల విద్యాధికారి దేవేంద్ర చారికి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించారు.అనంతరం సిఐటియు మండల కో కన్వీనర్ అంగిరేకుల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికులు రెక్కాడితే డొక్కాడని,పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన కార్మికులకు గత ఆరు నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదని వాపోయారు. మధ్యాహ్న భోజన నిర్వహణకై కార్మికులు అప్పులు చేసి,వడ్డీలకు తెచ్చి నడిపించాల్సిన గత్యంతరం వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఒక గుడ్డు ధర ప్రభుత్వం 6 రూపాయాలు కేటాయిస్తే బయట మార్కెట్లో ఏడు రూపాయలు ఉన్నదని,నిత్యవసర సరుకుల ధరలు కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పి కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నాయన్నారు.నూతన చట్టాల పేరుతో నాలుగు లేబర్ కోడ్లను ఏర్పాటు చేసి కార్మిక హక్కులను కాలరాస్తుంన్నారని వారు ఎద్దేవ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులకు మూడువేల వేతనం ఇస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని వారు విమర్శించారు.ఇచ్చిన మెనూ ప్రకారం పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలని. పెరిగిన గుడ్ల ధర కనుగుణంగా బిల్లులు చెల్లించాలని,ఉచిత గ్యాస్ ని అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 28,29 మరిపేడలో జరుగు సిఐటియు 4వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, యశోద,ఎన్.ఉపేంద్ర.ఎం. లక్ష్మి, బి.విజయ, కోటమ్మ,వెంకటమ్మ, సలీమా,సమ్మక్క,సునీత తదితరులు పాల్గొన్నారు.






## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సూపర్డెంట్




నల్లబెల్లి ,నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య , మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సూపర్డెంట్ ఎండి హబీద్ అలీ విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అందుకు ప్రత్యక్ష సాక్ష్యం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆహ్వానిత సభ్యుల వివరాలు తెలిపే బోర్డుపై తెల్ల కాగితం పై జిరాక్స్ తీసి అతికించడమే నిదర్శనం, ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న బలరాం నాయక్ మెంబర్ అఫ్ పార్లమెంట్, దొంతి మాధవ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు, పాల్వాయి శ్రీనివాస్ చైర్మన్ -వ్యవసాయ మార్కెట్ కమిటీ నర్సంపేట , విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్న సూపర్డెంట్ ను తక్షణమే సస్పెండ్ చేయా లని తెలంగాణ ఉద్యమకారుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

## జానపద, వృత్తికళాకారుల సమస్యలపై రాష్ట్ర సదస్సు



భీమదేవరపల్లి, నవంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలోని జానపద, వృత్తికళాకారుల ఆవేదనలకు మాధ్యమంగా జానపద సకల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర సదస్సు ఈ నెల 28న కరీంనగర్ కళాభారతిలో జరగనుంది. ఈ సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని అంబేద్కర్ కూడలిలో సదస్సు పోస్టర్‌ను సంఘ సేవకుడు వలస సుభాష్ చంద్రబోస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జానపద కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. వేలాదిమంది వృత్తికళాకారులు గుర్తింపు, రక్షణ కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులకు గుర్తింపు కార్డులు, వృద్ధ కళాకారులకు పెన్షన్‌లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ, బోనాలు వంటి రాష్ట్ర పర్వదినాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె అభ్యర్థించారు. ఈ నెల 28న జరిగే రాష్ట్ర సదస్సు కళాకారుల సమస్యలపై విస్తృత చర్చలకు ప్రధాన వేదికగా నిలవనుందని సంధ్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఇంటెలెక్షన్ ఫోరమ్ కోఆర్డినేటర్ డా. ఎదులాపురం తిరుపతి, బాలల హక్కుల ప్రజావేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జ్ బైరి చంద్రశేఖర్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గొల్లెన బాలమని, తాళ్లపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డుపై రూ,5 లక్షల వ్యయంతో భక్తుడు రేకుల షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పాలకుర్తి నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘాట్ రోడ్ మార్గంలో భక్తుల సౌకర్యార్థ భక్తుడు రూ. 5 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. మహబూబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి చెందిన వంగ సోమిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఘాట్ రోడ్డు మార్గంలో ప్రయాణించే భక్తులకు ఎండాకాలం, వర్షాకాలం ఇబ్బందులు కలగకుండా ఘాట్ రోడ్ మార్గంలో రూ. 5 లక్షల వ్యయంతో రేకులతో షెడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు ప్రజలకు

# అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్



నర్సింహుల పేట నవంబర్ 24 సూర్యా మేజర్ న్యూస్. పేద మధ్య తరగతి వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందించాలని అధికారులకు కార్యకర్తలకు డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఉప సభ పతి రామచందర్ నాయక్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలో రైతు వేదికలో డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ సంక్షేమ పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి ద్వారా పెట్రోల్ బంకులు, క్యాంటిన్లు, సోలార్ పవర్ ప్లాంట్ ల నిర్వహణ, ఆర్టీసీ బస్సులకు యజమానులు చేయడం, వంటి స్వయం ఉపాధి రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించాలని. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. పేదలందరికి ప్రభుత్వ పథకాలు చేర్చేలా లీడర్లు, అధికార యంత్రాంగం పాటుపడాలన్నారు. పేద మహిళలందరికీ చీరలను అందించనున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ బాబు, మధుసూదన రాజు, ఏపిఎం రాములు నాయక్ అధికారులు అకిల్ మండల మహిళా అధ్యక్షురాలు కడుదుల జ్యోతి సీఏలు ఎపివోలు, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



గూడూరు నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): గ్రామపంచాయతీ పరిధిలోని ఒడ్డెర గూడెం కి చెందిన సూర పూలమ్మ కుమారుడు సుర శ్రీనివాస్ వివాహానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి. మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టా వెంకన్న. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ . గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు. జిల్లా నాయకులు బోడిగే సతీష్. మండల నాయకులు ఓర్సు బిక్షపతి.లి గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రస మల్ల యాకయ్య. బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. జిల్లా సహాయ కార్యదర్శి. అర్రెమ్ వీరస్వామి మండల కార్యదర్శి సుర గంగయ్య. టౌన్ కార్యదర్శిసుర శ్రీనివాస్.గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస మల్ల రాములు. తంగళ్ళపల్లి సునీల్. డాక్టర్ ఓర్సు రాజేందర్. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు నాగరాజు. పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో ఎంపీవో లను సన్మానించిన సిఐటియు నాయకులు





దేవరుప్పుల నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలో గ్రూప్-1 ద్వారా ఎంపీడీవో గా నియమితులైన కుమారి మేనక పొడేల్, గ్రూప్-2 ద్వారా ఎంపీవో గా ఎంపికైన వెంకటేష్ లను సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో దేవరుప్పుల మండల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడు సంగి కరుణాకర్ ఆధ్వర్యంలో వారిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఎంపీడీవో ఎంపీవో లను సన్మానించిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచందర్ జిల్లా కోశాధికారి బత్తిని వెంకన్న మండల కోశాధికారి ఎడవెల్లి వెంకట్ రెడ్డి సహాయ కార్యదర్శి గనగాని ఉప్పలయ్య ఉపాధ్యక్షుడు వారాల సోమరాజు దావుల శ్రీనివాస్ సట్ల యాదగిరి చింత రామచంద్రు తదితరులు ఉన్నారు.

# రైతు రాజ్యం తేవడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

### - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డోర్నకల్ శాసనసభ్యులు

నర్సింహుల పేట నవంబర్ 24 సూర్య మేజర్ న్యూస్. మండల కేంద్రంలో సోమవారం మండల కేంద్రంతో పాటు వస్త్రం తండా ముంగిమడుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఉపసభపతి రామచందర్ నాయక్ లాంఛనంగా ప్రారంభించి రైతులతో మమేకమయ్యారు. ప్రారంభోత్సవం అనంతరం నాయకులు రైతులతో సమీపంగా మాట్లాడుతూ ఈ సీజన్‌లో వరి దిగుబడి, నీటి లభ్యత, ఎరువుల సమస్యలు, మార్కెట్ ధరల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం లభించడంతో సంతోషం వ్యక్తం చేశారు. రైతు కష్టించి పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొంటుంది, ఒక్క రూపాయి కూడా నష్టం జరగనివ్వము అని హామీ ఇచ్చారు. తెలంగాణలో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంట్, రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఇవన్నీ రైతాంగానికి పట్టుగొమ్మని గుర్తు చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభంతో పరిసర ప్రాంత రైతులకు ధాన్యం అమ్మకం సులభమైంది. ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే న్యాయమైన ధర, త్వరిత చెల్లింపులు లభిస్తాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో అంజలి ఏవో వినయ్ కుమార్ సొసైటీ చైర్మెన్ రాము గౌడ్, డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ నర్సింహులపేట టౌన్ అధ్యక్షులు రామకృష్ణ, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జైపాల్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాస్ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్ వెంకన్న గౌడ్ భిక్ష దసరా నాయక్ పొన్నం శ్రీకాంత్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ నాయకులు చిర్ర సతీష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్,బొబ్బ సోమిరెడ్డి లింగారెడ్డి, మండల నాయకులు షేర్ రామకృష్ణ పల్లెల శ్రీనివాస్ రమేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ ఉప్పలయ్య మధుకర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మల్లయ్య రమేష్ నాయక్ ప్రవీణ్ సురేష్ నాయక్ అవిలయ్య నీలం వెంకన్న వీరన్న సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్ వెంకన్న హరిలాల్ దేవీ లాల్ వీరు శంకర్ లక్మయ్ రఘు గౌనీ యాదగిరి నేతలు రవి ఉపేందర్ కసా యాకన్నా వెంకన్న యకయ్య శ్రీను ముంగిమడుగు మహిళ అధ్యక్షురాలు శోభ, మల్సూరు, సీసీలు, కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు,





## స్పెల్ బీ పోటీల్లో మహర్షి విద్యాలయ విద్యార్థిని ప్రతిభ




బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 24. బయ్యారం మండల కేంద్రానికి చెందిన హరిదస్యం మహతి (14) మహర్షి విద్యాలయంలో 9వ తరగతి చదువుతూ తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రతిభ చాటారు. అలాగే రాష్ట్ర స్థాయిలో నిర్వహించే స్పెల్ బీ పోటిల్లో కూడా ప్రతిభ చాటలని మహర్షి విద్యాలయ ప్రిన్సిపాల్,యాజమాన్యం,బాలిక తల్లిదండ్రులు సుదర్శన చార్యులు, పూర్ణిమ కళ్యాణి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని మహతిని అభినందించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం ధ్యేయం

- మహిళలకు చీర,సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం సాంప్రదాయం
- ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



మహబూబాబాద్ నవంబర్ 24మేజర్ న్యూస్ (సూర్య) కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో గ్రంథాలయంను ప్రారంభించారు. అనంతరం ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని, రాష్ట్రంలోని మహిళలందరికీ తమ ఇంటి ఆడపడుచులుగా భావిస్తూ చీర,సారె పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ సాంప్రదాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద రెండు యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్, సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ లబ్ధిదారులకు గ్రామ సంఘాల నుండి రెండు లక్షల రూపాయలు రుణ సదుపాయం కల్పించిందన్నారు. డ్వాక్రా మహిళల ద్వారా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆకాశమే హద్దుగా ఎదిగే విధంగా సాంకేతాలు ఇచ్చేలా ఇందిరమ్మ చీరలకు ఆకాశరంగును ఎంచుకున్నామన్నారు. అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు అందజేస్తామని అన్నారు. జంగిలి గుండ గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రెండు మూడు నెలల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్ కు భూమి పూజ కార్యక్రమం చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరలు నాణ్యత లేదని ఏ ఒక్క మహిళ కూడా బతుకమ్మ చీరలు ధరించలేదని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన చీరలను ఆడపడుచులకు అందజేయడం జరుగుతుందన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ,సర్పంచ్ ఎన్నికల్లో స్థానికంగా ఉన్న నాయకులను ఎంచుకోవాలని తమ ఓటు ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిండి మధుసూధన్ రాజు,ఎంపిఓ రఘువరన్, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్ తిరుపతిరెడ్డి, ఎపిఎం శంకర్ నాయక్,సిసి లు సుమలత, స్వర్ణలత, కృష్ణయ్య, ఎఇఓలు,విఓఎ లు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి, ప్రకాష్ రెడ్డి,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే కోచ్‌ను వరంగల్‌కు తెస్తే ప్రతిఘటిస్తాం

- మానుకోట కు అన్యాయం జరిగితే మేం చూస్తూ ఊరుకోం
- ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏం చేస్తున్నారు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు

మహబూబాబాద్ నవంబర్ 24మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ కు వచ్చిన రైల్వే కోచ్ ప్రాజెక్ట్ ను వరంగల్ కు తీసుకుపోయే కుట్ర జరుగుతోందని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ యంపి కడియం కావ్య మానుకోట కు మంజూరైన భారీ రైల్వే ప్రాజెక్టును తరలించే పనిలో ఉంటే,ఇక్కడ యంపి, ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మానుకోట చరిత్ర తెలుసు కదా, తిరుగుబాటు ప్రారంభం కాక ముందే ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపీ మౌనం వీడాలని కోరారు. అంతేకాకుండాప్రత్యక్షంగా,పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి కల్పించే రైల్వే మెగా మెయింటనెన్స్ డిపో ప్రాజెక్టు పనులను మహబూబాబాద్ లో వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం, ప్రాజెక్టుల మంజూరు కోసం, మన ప్రజల సంక్షేమం కోసం, భవిష్యత్ తరాల బాగుకోసం అందరం ఆలోచించాలని,అంతే తప్పా వచ్చిన భారీ ప్రాజెక్టులు కూడా వలసపోతుంటే మీరు మౌనంగా ఉండగలరేమో కానీ, మేము మాత్రం సహించలేమని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, రవి నాయక్ ,డౌలాగర్ శంకర్, ఎడ్ల వేణు, మార్నేని రఘు,అంబల శివ, మంగళంపల్లి కన్న, జెర్రిపోతుల వెంకన్న పాల్గొన్నారు.



## వైన్స్ తరలించాలని ప్లకార్డ్ తో నిరసన




భీమదేవరపల్లి, నవంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి అతి సమీపంలో నడుస్తున్న మద్యం దుకాణాన్ని వెంటనే తరలించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ సోమవారం వైన్స్ ముందు ప్లకార్డు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. దేవాలయానికి అతి దగ్గరలో వైన్స్ ఉండటం భక్తుల మనోభావాలను దెబ్బతీసే అంశమని సంపత్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయానికి వచ్చే మహిళలు, కుటుంబాలు ఇబ్బంది పడుతున్నప్పటికీ అబ్కారీ శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. మద్యం దుకాణాన్ని తక్షణమే వేరే ప్రదేశానికి మార్చాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే వైన్స్ ముందు బైఠాయించి దీక్షకు దిగుతానని హెచ్చరించారు. స్థానికులు కూడా వైన్స్ తరలింపుపై ఏకగ్రీవ అభిప్రాయం వ్యక్తం చేస్తూ సంపత్ నిరసనకు సంఘీభావం తెలిపారు.

## ఎలమందల మధుర ను ఆశీర్వదించిన వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్‌లు



గూడూరు నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ): గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు గూడెం కి చెందిన ఎలమందల మాధవి రవీందర్ కుమార్తె (మధుర )సారీ ఫంక్షన్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మల నాయక్ సతీమణి వంకడోత్ సునీతలు హాజరై చిన్నారిని ఆశీర్వదించి బహుమతిని అందజేశారు, ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్. నాగేల్లి వీరస్వామి. యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్. కాంతా చారి. రాజేష్. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాణిక్యాపూర్‌లో మాజీ విప్ నల్లాల ఓదేలు పరామర్శ



భీమదేవరపల్లి, నవంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదేలు సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, ధైర్యం చెప్పి ఓదార్పు తెలిపారు. ఆయన వెంట మంచిర్యాల జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వూదరి చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకన్న, నాయకులు ఊదరి కుమారస్వామి, రాజశేఖర్, మల్లేష్, కుంట రవి, వెంకట్రాజం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉంది

- బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



ఆత్మకూరు నవంబరు 24, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారని అప్పుల పాలు చేశారని. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, మా ప్రజా ప్రభుత్వం వచ్చాక గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన సిసి రోడ్, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలకు నిజమైన అభివృద్ధి మహర్దశను చేరుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,



మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, స్థానిక మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి,ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు , కంచ రవికుమార్, మాజీ ఎంపీటీసీలు , మాజీ ఉపసర్పంచ్చులు , మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికరాల వాసు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్, బోరిగం స్వామి , కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి , కాంగ్రెస్ మండల సమన్వయ సభ్యులు ముద్దం సాంబయ్య, , మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి, గడ్డం దాసు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు , గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ రఘుపతి, చిదిరాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు పరికి రమేష్, పరికి బాబు, ఓరుగంటి కర్ణాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ లో అరుదైన సర్జరీ విజయవంతం

- డాక్టర్ విశాల్ కంటే చే ఆర్ఎస్ఓవి రప్చర్ విత్ సివియర్ అయోటిక్ రిగాజిగేషన్ సర్జరీ






హనుమకొండ, నవంబర్ 24,ప్రముఖ యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ లో అరుదైన సర్జరీ విజయవంతమైందని హార్ట్ అండ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కార్డియోథొరాసిక్, మినిమల్లీ ఇన్వాసివ్ సర్జన్ డాక్టర్ విశాల్ కంటే తెలిపారు. హనుమకొండ లోని యశోద హాస్పిటల్ బ్రాంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ విశాల్ కంటే మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అమీన్ పేట గ్రామానికి చెందిన బద్రు తీవ్రమైన శ్వాస గుండె వైఫల్య లక్షణాలతో తమను సంప్రదించాడని పలు వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె కండరాలలో వాళ్ళు చీలిపోయిందని తేలింది అన్నారు. వెంటనే యశోద లో ఉన్న నిష్ణాతులైన వైద్య బృందం ఆధ్వర్యంలో తాము ప్రపంచంలోనే చాలా అరుదైన



శాస్త్ర చికిత్స ఆర్ఎస్ఓవి రప్చర్ విత్ సివియర్ అయోటిక్ రిగాజిగేషన్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేశారు. రోగి అతి తక్కువ సమయంలోనే కోలుకొని వ్యవసాయ పనులు సైతం చేస్తున్నారని తెలిపారు. రోగి బద్రు మాట్లాడుతూ గుండె తీవ్ర సమస్యతో బాధపడుతూ వరంగల్, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలో పలు ఆసుపత్రిలో సంప్రదించిన లాభం లేకపోవడంతో తెలిసిన వారి ద్వారా యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ లో సంప్రదించగానే వారు వెంటనే స్పందించి మంచి వైద్యం అందించి ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహించి పూర్తి ఆరోగ్య వంతుడిగా మార్చారాని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకొని నా వ్యవసాయ పనులు కూడా నేను చేసుకుంటున్నాను.

# శాయంపేట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

- విధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన చేసిన డిసిపి అంకిత్ కుమార్





శాయంపేట, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మరియు స్టేషన్ పరిసరాలను సోమవారంఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పరకాల ఏసీపీ,సి సతీష్ బాబు తో కలిసి శాయంపేట పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో డిసిపి అంకిత్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి చెట్లను నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను చెక్ చేసి అధికారులకు తగిన సూచనలు చేసినారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బందితో పాటు సిఐ పి రంజిత్ రావు, ఎస్సై జె.పరమేశ్వర్ పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

- కామారం గ్రామంలో 16 సీసీ కెమెరాల ఏర్పాటు
- ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్





ఆత్మకూరు నవంబరు 24, మేజర్ న్యూస్ (సూర్య):ఆత్మకూరు మండలంలోని కామారం గ్రామ భద్రతను మరింత బలపరచేందుకు ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ ఆధ్వర్యంలో మూల మధుకర్ ,రుద్ర కన్సల్టెంట్స్ సహకారంతో గ్రామంలో మొత్తం 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.తన స్వగ్రామాన్ని మరింత సురక్షితంగా మార్చాలనే సంకల్పంతో, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ కెమెరా లను ఏర్పాటు చేసినట్లు మధుకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిపి సతీష్ బాబు, సీఐ సంతోష్ ,ఎస్సై సతీష్ పాల్గొని గ్రామ భద్రత కోసం ముందడుగు వేసిన మధుకర్‌ను గ్రామ ప్రజలతో కలిసి అభినందించారు. గ్రామ అభివృద్ధి,భద్రత కోసం చేసిన కృషి అందరి ప్రశంసలు అందుకున్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

**- తీరనున్న ముదిరాజ్‌ల కమ్యూనిటీ భవనం కళ**
**- భవన నిర్మాణానికి 10 లక్షల ప్రొసిడింగ్ కాపీ అందజేత**



లింగాలఘణపురం నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం నవాబ్ పేట గ్రామంలో ఇటివల జరిగిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కమ్యూనిటీ భవనం కొరకు ఎమ్మెల్యే ని కోరగ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారం రోజుల్లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.ముదిరాజ్ సంఘం తరపున కమ్యూనిటీ హాల్ భవనానికి 10 లక్షల రూపాయలు నిధులు మంజూరుచేసిన ప్రొసిడింగ్ కాపీ ముదిరాజ్ సంఘం నాయకులకు అందించడం జరిగింది.ముదిరాజ్ సంఘం తరపున శాసనసభ్యులు కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాంపే సత్తయ్య, కార్యదర్శి చింతల రాములు ,ఈర్ల చెందుర్, సమ్మయ్య,రాజు, కనకరాజు,ఉపేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీరల పంపిణీ



లింగాలఘణపురం నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపూర్ మండలం నవాబ్ పేట గ్రామంలో ఆడబిడ్డలకు సారేగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నామని మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి నాగేందర్ పటేల్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతున్నాయని బొల్లంపల్లి నాగేందర్ పటేల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బూడిద రాజయ్య, బూడిద సదానందం, రాజు, ముత్తినేని ఉపేందర్, మైదం సాయి, సిద్దు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి

ఆత్మకూరు నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు పోలీస్





స్టేషన్‌లో సోమవారం వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి ఎస్ .అంకిత్ కుమార్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ బాబు పూల మొక్కతో డిసిపిని స్వాగతించారు. ఆ తర్వాత డిసిపి పోలీసులకు గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి, స్టేషన్లోని ఆయుధాలు, రికార్డులను పరిశీలించి, వచ్చే కేసులను ,వున్న కేసులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆర్. సంతోష్, ఎస్సై పి తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్ ఆవరణలో పూల మొక్కలు నాటారు.

## పాలకుర్తి తహసిల్దార్ గా సూత్రం సరస్వతి



పాలకుర్తి నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి నూతన తహసీల్దార్ గా కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా పనిచేసిన సూత్రం సరస్వతి ని నియమిస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ భాష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.పాలకుర్తి తహసీల్దారుగా పనిచేసిన శ్రీధర్ కలెక్టర్ కార్యాలయానికి సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు.

## మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకోవాలి**
**- ఏఎంసి వైస్ చైర్మన్ రవీందర్**



శాయంపేట, నవంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య : రైతులు పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధర పొందాలని పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని కాట్రపల్లి, సూర్య నాయక్ తండ, గోవిందపూర్ గ్రామాలలో ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ పొందాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తాలు, తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వేణుగోపాల్ రావు, పిఎసిఎస్ సీఈవో రాజమోహన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైనాల కుమారస్వామి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మారేపల్లి కట్టయ్య, జగన్, రఘు సింగ్, లక్ష్మణరావు, మొగిలి, లక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్స్ స్టడీ మెటీరియల్ అందజేత

**- మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్**





దేవరుప్పుల నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాత మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ సోమవారం టీ-షర్ట్స్, ప్యాంట్స్ (యూనిఫామ్స్) ఎగ్జామ్ ప్యాడ్స్, నోట్ బుక్స్, విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ విరాళంగా అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కామరెడ్డిగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాత మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ యూనిఫామ్స్ స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలంటే దాతలు సహకరించాలని అన్నారు. భవిష్యత్తులో పాఠశాలకు మౌలిక వసతులకు సంబంధించి ఇంకేమైనా అవసరం ఉంటే కూడా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మహమ్మద్ జాకీర్ హుస్సేన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఖాజా నసీరుద్దీన్ కృష్ణ గ్రామస్తులు తీగల సత్యనారాయణ వెంకన్న కృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే దొంగలు బీభత్సం

పాలకుర్తి నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం అయ్యంగారి పెల్లి గ్రామం ఎల్లమ్మ గడ్డ తండా లో సోమవారం మధ్యాహ్నం సమయంలో పాలకుర్తి చాకలి ఎల్లమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోత్ రమేష్ ఇంట్లో 15 వేల రూపాయలు, 27 తులాల వెండి పోవడం జరిగింది.

## సామాజిక కార్యకర్త బక్క జడ్సన్‌ను బేషరతుగా విడుదల చేయాలి

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్): 2024 మార్చి నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలని గవర్నర్ కార్యాలయంలో మూడుసార్లు మెమోరాండం ద్వారా విన్నవించినా గవర్నర్ స్పందించకపోవడంతో మరోసారి రాజ్ భవన్ కు ఆధారాలతో వెళ్లిన జడ్సన్ గారిని రాజ్ భవన్ లోకి అనుమతించక,అరెస్టు చేయడం అక్రమం అన్యాయం. జడ్సన్ గారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలి. సిఏజి ఇచ్చిన రిపోర్టు ప్రకారం2024 -25 ఆర్థిక బడ్జెట్లో సుమారు 12,800 కోట్లు రిటైర్ అయిన ఎంప్లాయిస్ కు బడ్జెట్లో మంజూరు చేసినట్లు తెలిసింది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఇతరత్రా సంక్షేమ పథకాలకు వాడుకొని రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించకుండా కాలయాపన చేస్తుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలపై వెంటనే చెల్లించాలి, లేనిచో ఉద్యోగులందరి ఆగ్రహానికి ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని తెలిపిన సామాజిక కార్యకర్త భక్కా జంక్షన్ గారిని అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వం 2024 మార్చి నుంచి రిటైర్మెంట్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు వారికి రావలసిన ప్రయోజనాలను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో అదే రాజ్ భవన్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.అధ్యక్షులు బంధారపు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి ఇంద్రాసేనా రెడ్డి అధ్యక్షులు మిర్యాల రమేష్ జనగామ జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ

# ఆడబిడ్డలను గౌరవించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ
- ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్
- ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హార్, నవంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలను గౌరవించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్ అన్నారు. ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని తాడిచర్ల, పెద్దతూండ్ల, మల్లారం వల్లెంకుంట గ్రామాలలో రాష్ట్ర ఈజీఎస్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ ఆధ్వర్యంలో స్వశక్తి సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దండు రమేష్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఆడబిడ్డలు పుట్టింటికి వస్తే చీర సారేతో గౌరవిస్తారని అదే సాంప్రదాయాన్ని తెలంగాణ ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తుందని అలాగే మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా నవంబర్ 19న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ స్వశక్తి సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలు ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు కాబట్టి అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆడబిడ్డల పేరు మీద ప్రవేశపెడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు, ఎంపిడిఓ క్రాంతి కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున్ రెడ్డి, రాజు,సతీష్ వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సెర్ఫ్ సిబ్బంది,స్వశక్తిసంఘాల మహిళలు పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ఆత్మకూరు నవంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తక్కళ్ళపల్లి తిరుపతి తల్లి తక్కళ్ళపల్లి సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి దశదిన కర్మ లో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మరావు మరియు మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్, దయాకర్, రాజేందర్ రెడ్డి, భయ్యా పైడి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ చీరల పంపిణీ



దేవరుప్పుల నవంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడపడుచులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి కార్యక్రమం కింద ఆడపడుచులకు చీరల పంపిణీలో సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల గ్రూపుల మహిళలకు చీరల పంపిణీని ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జనగామ జిల్లా చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసారపు ధర్మారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పులయ్య మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి తోటకూరి పాండుకృష్ణ చిలుకూరు చంద్రమౌళి జక్కుల గంగరాజు పులిగిల్ల ఎల్లయ్య మల్లేష్ సోమన్న పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కార్యకర్తలు యువజన నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతా
- అభివృద్ధికి ప్రజలు సహకరించాలి
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ టౌన్, నవంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య : నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని, రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి 62 డివిజన్ సోమిడిలో సుమారు 1.20 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామీణ వాతారణంలో ఉన్న కాజీపేట ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రధాన సమస్యలను గుర్తించి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని,జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్,సయ్యద్ విజయశ్రీ, రాజాలి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎక్స్ కౌన్సిలర్ నాగరాజును పరామర్శించిన ఎమ్మెల్యే

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 24 మేజర్ న్యూస్): జనగామ 12వ వార్డ్‌కు చెందిన మాజీ కౌన్సిలర్ గుర్రం నాగరాజు సోమవారం ఉదయం జరిగిన బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించారు. జనగామ వీవర్స్ కాలనీలోని నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అవసరం ఐతే నా సొంత నీలిమలో హాస్పిటల్ లో వైద్య సహకారం అందిస్తామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.



# జనగామ అమ్మ క్యాంటీన్ కు బియ్యం కూరగాయలు నిత్యవసర సరుకులు అందజేసిన కోయల్ కార్ కిరణ్ కుమార్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ మేజర్ న్యూస్): జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారంగా జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి 25 కిలోల బియ్యం కూరగాయలు నిత్యవసర సరుకులు అందజేశాయన్న కోయల్కర్ కిరణ్ మానవతా దృక్పథంతో జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములై ఆదర్శంగా నిలిచారు ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ పెళ్లి రోజు పుట్టినరోజు ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చే విధంగా నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు అండగా భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు వారి వారి గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో ప్రజలు యువత ఒకే తాటిపై వచ్చి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి బింగి నరసింహులు, చందు ,బంటి, పాల్గొన్నారు